WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూన్ 20, 2024 | సంపుటి - 20 | సంచిక 280 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# 21న కేబినేట్ భేటీ

## రుణమాఫీ తదితర అంశాలపై చర్చ



హైదరాబాద్,జూన్19(నినాదం):

తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో రుణమాఫీ చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కార్యచరణ వేగవంతం చేసింది. ఓవైపు నిధుల సమీకరణ చేస్తూనే... మరోవైపు అర్హులను తేల్చే పనిలో పడిరది. ఇప్పటికే దీనిపై అధికారులు ఓ కార్యచరణ సిద్ధం చేశారని తెలుస్తోంది. వీటిపై నిర్ణయం తీసుకునేందుకు 21 రాష్ట్ర మంత్రి మండలి సమావేశం కానుంది. 21న జరిగే తెలంగాణ మంత్రిమండలి భేటీలో ముఖ్య అంశంగా రుణమాఫీ ఉంటుందని అంటున్నారు. ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించి కీలకమైన నిర్ణయం తీసుకోనున్నారు.

▶▶2లో..



# డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ

## ఇంద్రకీలాద్రి పండితుల వేదాశీర్వచనం

అమరావతి, జూన్19(నినాదం):

ఏపీ డిప్యూటీ సీఎంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉదయం10 గంటల 47 నిమిషాలకు బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల తర్వాత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పవన్ కు ఇంద్రకీలాద్రి దేవస్థాన వేదపండితుల ఆశీర్వచనాలు అందించారు. బాధ్యతలు స్వీకరించగానే పలు ఫైళ్లపైన పవన్ సంతకాలు చేశారు. పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎంతో పాటుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. ఇందుకు సంబంధించిన అధికారిక పత్రాలపై ఆయన సంతకం చేశారు.

▶▶2లో..

# లోక్‌సభ స్పీకర్ పదవిపై తేల్చని బిజెపి

- అంతర్గతంగా పార్టీలో మంత్రుల చర్చ
- డిప్యూటి కోసం పట్టుబడుతున్న ఇండి కూటమి
- మోడీ వచ్చిన తరవాతే అభ్యర్థిపై స్పష్టత

న్యూఢిల్లీ,జూన్19(నినాదం):

లోక్‌సభ స్పీకర్ సీటుపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ సారి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సీట్లు బీజేపీకి సొంతంగా రాకపోవడంతో? లోక్‌సభ అధ్యక్ష పదవిపై రాజకీయం నడుస్తోంది.

▶▶4లో..





# విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా

## వివరాలు ఉంటే ఇవ్వొచ్చు కదా - విచారణ కోరిందే జగదీశ్వర్ రెడ్డి

## కెసిఆర్ తీరుపై భట్టి ఆగ్రహం

జ్యుడీషియల్ విచారణను మాజీ సీఎం కేసీఆర్ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అధికారిని దిగిపో అనాల్సిన పనేముంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. కేసీఆర్ ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు.

▶▶2లో..

హైదరాబాద్,జూన్19(నినాదం):

మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు.తెలంగాణ లో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వ్యక్తులను ఉక్కుపాదంతో అనిచివేస్తామన్నారు.

# రాష్ట్రంలో 65 అడ్వాన్స్ లెర్నింగ్ సెంటర్లు

- నైపుణ్యం పెంచేందుకు ఐటిఐ ల ఆధునీకరణ
- జిల్లాలో రూ.30 కోట్లతో 478 పాఠశాలలో మౌలిక వసతుల కల్పన
- స్థానిక యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రత్యేక కార్యాచరణ
- మంథనిలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు







పెద్దపల్లి ప్రతినిధి/మంథని, జూన్19(నినాదం):

మార్కెట్ లో వచ్చే కొత్త కోర్సులు, ట్రెండ్స్ కు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు ఐటిఐ లను ఆధునీకరిస్తున్నామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో 65 అడ్వాన్స్ లెర్నింగ్ కేంద్రాలను రూ.2234 కోట్లతో టాటా కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాటారం ఐటిఐ ఆధునీకరణ కోసం రూ.6 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించాయని చెప్పారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనుల వివరాలను మంత్రి ఆరా తీశారు. పాఠశాలను పూర్తిగా పరిశీలించారు. 10వ తరగతి ఫలితాలలో 10 జీపీఏ సాధించిన పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను మంత్రి అభినందిస్తూ సన్మానించారు. పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో

▶▶2లో..

# విద్యార్థులకు డిజిటల్ లెసన్స్ ప్రసారం

- జూన్ 20 నుండి 30వ తేదీ వరకు విద్య ఛానల్‌లో ప్రసారాలు
- తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు
- జూలై మొదటి వారంలో రెగ్యులర్ పాఠాలు
- టి`సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి

హైదరాబాద్ (నినాదం):

తెలంగాణ లోని పాఠశాల విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు టి`సాట్ సిద్ధమైంది. ఈ నెల 20వ తేదీ గురువారం నుండి డిజిటల్ పాఠాలు టి`సాట్ విద్య ఛానల్ లో ప్రసారం కానున్నాయి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:05 గంటల వరకు ప్రసారాలు కొనసాగనున్నాయి.

02

# బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి

- వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలవాలి
- నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాల్లో ముందుండాలి
- బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించిన డిప్యూటి సిఎం భట్టి
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఆగ్రహం





# నలందా కొత్త క్యాంపస్ ప్రారంభం

## ఇది వారసత్వం, సంస్కృతికి చిహ్నం

## క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధాని

**కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే**

**దాల్ సరస్సు ఒడ్డున యోగా వేడుకలు**

**7వేల మందితో కలసి యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ**

పట్నా,జూన్19(నినాదం):

నలంద విశ్వవిద్యాలయం భారత దేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు. బిహార్‌లోని రాజ్‌గిర్‌లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర వి.అర్లేకర్, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ ఈ కొత్త క్యాంపస్ భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందన్నారు. అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదని వివరించారు. ఐదో శతాబ్దంలో స్థాపించిన పురాతన నలంద విశ్వవిద్యాల

▶▶2లో..

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలోనే పాలసీ

- హైదారాబాద్ సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు
- అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

ఖమ్మం,జూన్19(నినాదం):

గడిచిన పదేళ్లలో పత్రిక స్వేచ్ఛను హరించారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులను గత ప్రభుత్వం విపరీతంగా ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. గతంలో కేసిఆర్ జర్నలిస్టులతో హిప్నాటిజం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి మాత్రమే జర్నలిస్టులకు మేలు చేశారని చెప్పారు. మార్పు కావాలని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న మనమే అన్ని సాధించుకుంటామన్నారు. యుద్ధ ప్రాతిపదికన జర్నలిస్టులకు భూములు స్వాధీనం చేస్తామని తెలిపారు.

▶▶2లో..





# బడిబాటలో గలాట

## బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ - కొట్లాడుకున్న కొండా, సునితా లక్ష్మారెడ్డి !

## ప్రేక్షక పాత్రలో మంత్రి, పోలీసులు..!

కొల్చారం, జూన్19(నినాదం):

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ నూతన భవనం ప్రారంభోత్సవంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన బడిబాట గలాటాగా మారింది. సదరు కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, దుస్తులు పంపిణీ చేయడానికి వచ్చిన అటవీ పర్యావరణ, ధర్మాదాయ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు చేదు అనుభవం మిగిలింది. బడిబాట కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీపీ జడ్పిటిసి తోపాటు, ఎంపీటీసీలకు, ప్రోటోకాల్ పాటించకుండా కార్యక్రమం చేపట్టడంతో కాంగ్రెస్ నాయకులకు,

▶▶2లో..

నినాదం






# 21న తెలంగాణ కేబినేట్ భేటీ

**మొదటిపేజీ తరువాయి**

ఎవరెవరికి రుణమాఫీ చేయాలి, నిధుల సమీకరణకు ఏం చేయాలనే విషయంపై కూలంకుశంగా చర్చించనున్నారు. జులై17 రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. జులై నుంచే వ్యవసాయ పనులు ఊపందుకోనున్నాయని అప్పటి నుంచి రుణాలు మాఫీ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారట. జులై మధ్యలో రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి.. ఆగస్టు 15 కల్లా పూర్తి చేయనున్నారు. పీఎం కిసాన్ పథకంలో ఉన్న రూల్స్ ప్రకారమే మొత్తం మూడు విడతల్లో అప్పులు తీర్చేయనున్నారని టాక్. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ప్రజాప్రతినిధులు, ఐటీ కడుతున్న వాళ్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇప్పుడు రుణమాఫీ కూడా వారి వచ్చే ఛాన్స్ లేదంటున్నారు.

# డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ

**మొదటిపేజీ తరువాయి**

దీంతో డీప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా కూడా ఆయన బాధ్యతలు స్వీకరించినట్టయింది.జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విజయవాడ చేరుకున్న ఆయన క్యాంపు కార్యాలయంలోకి ఉప ముఖ్యమంత్రిగా తొలిసారి అడుగు పెట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. పలు శాఖల అధికారులతో పాటు పలువురు మంత్రి, పవన్ సోదరుడు నాగబాబు అభినందనలు తెలిపారు.

# విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా

**మొదటిపేజీ తరువాయి**

బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండిరగ్లో పెట్టదన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలి అభి అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు.

# బడిబాటలో గలాట

**మొదటిపేజీ తరువాయి**

బి ఆర్ ఎస్ నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఒకవైపు బీఆర్ఎస్ నాయకులు, జై తెలంగాణ అంటూ జై సునీతమ్మ అంటూ నినాదాలు చేయగా,, మరోవైపు కాంగ్రెస్ నాయకులు జై కాంగ్రెస్ జై రాజన్న, అంటూ ప్రతి నినాదాలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ భవనం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకుండా ఆవుల రాజిరెడ్డి గుమ్మడికాయ కొట్టగా, మంత్రి చేతుల మీదుగా జరిగే కార్యక్రమం ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుని చేతుల మీదుగా జరగడం ఏంటని ఎమ్మెల్యే మంత్రితో వాదించారు. ఎంపీపీ చాంబర్ రిబ్బన్ కటింగ్లో భాగంగా మంత్రి కొండా సురేఖ ముందుకు వెళ్లగా ఆమెతో పాటు వెళుతున్న సునీత లక్ష్మారెడ్డి స్థానిక ఎంపీపీ జడ్పీటీసీలను వెనుకకు తోస్తూ కాంగ్రెస్ నాయకులు ముందుకు వెళ్లిపోవడంతో అసహనం వ్యక్తం చేసిన ఎంపీపీ మంజుల, జడ్పిటిసి మేఘమాల అక్కడే నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి ఆంజనేయులు, సోమన్న గారి రవీందర్ రెడ్డి వారిని సముదాయించి ముందుకు తీసుకువెళ్లారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ తో పాటు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎంపీపీ, జడ్పిటిసి సైతం కార్యక్రమంలో పాల్గొని బాధితులకు చెక్కులు అందజేశారు.



# విద్యార్థులకు డిజిటల్ లెసన్స్ ప్రసారం

**మొదటిపేజీ తరువాయి**

టి`సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రసారాలకు సంబంధించిన వివరాలను వెల్లడిరచారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతో కూడిన విద్యను అందించాలనే ఆలోచనలో భాగంగా డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేస్తున్నట్లు సీఈవో తెలిపారు. 2023`24 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్రిడ్జి కోర్స్ లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆదివారం మినహాయించి తొమ్మిది రోజుల పాటు పాఠ్యాంశ ప్రసారాలుంటాయన్నారు. అరగంట నిడివిగల పాఠ్యాంశాలు ఉదయం పది గంటలకు మూడవ తరగతి విద్యార్థుల నుండి ప్రారంభమై పదవ తరగతి విద్యార్థుల వరకు డిజిటల్ పాఠాలు కొనసాగుతాయని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. డిజిటల్ లెసన్స్ మ్యాథ్స్, హిందీ, ఇంగ్లీష్, సైన్స్ తో పాటు మిగతా సబ్జెక్ట్ ల్లో రోజుకు మూడు గంటలు తొమ్మిది రోజులు పాటు 27 గంటలు ప్రసారమౌతాయన్నారు. మూడు భాషల్లో సిద్ధమైన లెసన్స్ తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలోని సైట్ (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ) తయారు చేసిన పాఠ్యాంశాల షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా పాఠశాలలకు చేరిందని గుర్తుచేశారు. ఆఫ్ లైన్ లో రెగ్యులర్ గా ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు అనుబంధంగా ఈ డిజిటల్ పాఠ్యాంశాల ప్రసారాలు కొనసాగనున్నాయని సీఈవో స్పష్టం చేశారు. జూన్ మొదటి వారంలో పాఠశాల విద్యాశాఖ అందించే రెగ్యులర్ షెడ్యూల్ పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను అందించనున్నామని, విద్యార్థులు`వారి తల్లిదండ్రులు డిజిటల్ పాఠ్యాంశాల ప్రాధాన్యతను గుర్తించాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# నలందా కొత్త క్యాంపస్ ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

యానికి అప్పట్లో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకొనేవారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. నలంద విశ్వవిద్యాలయం 800 సంవత్సరాల పాటు తన సేవలు అందించింది. 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్లు ఈ విశ్వవిద్యాలయాన్ని కూల్చివేశారు. అందులోని పుస్తకాలు, మాన్యుస్క్రిప్ట్‌లను తగులబెట్టారు. ఈ ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపదగా ప్రకటించింది.





**కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే**

న్యూఢిల్లీ:

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కాశ్మీర్‌లో జరుపుకోవాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. యోగాడేను ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ యోగా చేయనుండగా.. ఆ కార్యక్రమంలో దాదాపు ఏడు వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా.. యోగా డే సందర్భంగా మోదీ కశ్మీర్ లోయకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కశ్మీర్ ప్రజలతో మోదీకి మంచి అనుబంధం ఉంది. అందుకే ఆయన ఇక్కడికి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మోదీ రాక మాకెంతో గర్వకారణం. ఆ రోజు జరగబోయే కార్యక్రమంలో ఆయనతో పాటు 7 వేల మందికి పైగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం‘ అని మనోజ్ సిన్హా పేర్కొన్నారు. గత పదేళ్లలో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై యోగా ఎంతో గుర్తింపు పొందింది. ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల్లో 23.5 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు. ఏటా యోగా చేసే వారి సంఖ్య పెరగడం హర్షణీయం. ఒత్తిడి లేని ప్రశాంతమైన జీవితం కోసం ప్రజలు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు‘ అని జమ్మూకశ్మీర్ ఎల్‌జీ వెల్లడిరచారు. కాగా.. జమ్మూకశ్మీర్‌లో ఇటీవల వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకు గురిస్తోంది. దీంతో ఈ నెల 29న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సిన్హా పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలోనే పాలసీ

**మొదటిపేజీ తరువాయి**

ఖమ్మంలో జర్నలిస్టులకు రెండు మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని వెల్లడిరచారు. హెల్త్ కార్డు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. అమరులైన జర్నలిస్టులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. జర్నలిస్టులపై దాడుల గురించి నియంత్రణ చట్టం రూపొందిస్తా మని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు. త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు, మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో ఆగిపోయిందని తెలిపారు. మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించామని ఆ పక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు. అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్టాల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ కస్టడీ 3 వరకు పొడిగింపు

## వందకోట్లు డిమాండ్ చేసినట్లు ఆధారాలున్నాయన్న ఇడి

న్యూఢిల్లీ:

దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్టు జూలై 3 వరకు పొడిగించింది. మద్యం కుంభకోణంలో అరెస్టయిన కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయనను కోర్టు ముందు హాజరు పరిచారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ రూ.100 కోట్లు డిమాండ్ చేసినట్లుగా ఆధారాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టుకు తెలిపింది. అరెస్టుకు ముందే ఆధారాలు సేకరించినట్లుగా పేర్కొంది. కేజ్రీవాల్ పీఎంఎల్ఏ కింద దాఖలు చేసిన ఛార్జిషీట్లలో ఆయన పేరు లేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదించారు. సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో సైతం కేజ్రీవాల్‌ను నిందితుడిగా పేర్కొన లేదన్నారు. కేజ్రీవాల్ కింది కోర్టులో బెయిల్ పిటిషన్ వేయవచ్చని మే 10న సుప్రీం కోర్టు ఆదేశాల్లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో కేజ్రీవాల్ అరెస్టు సమయం వెనుక దురుద్దేశం ఉందన్నారు.

# బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి

హైదరాబాద్:




దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండిరగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలని అన్నారు.అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు. పెట్టుబడి దారులకు పంచడం బీజేపీ విధానమని కీలక వ్యాఖ్యలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు సంపదలో వాటా.. అధికారం లో వాటా ఉండాలి అనేది కాంగ్రెస్ విధానమని తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు టెక్నికల్ నాలెడ్జి ఉన్న వాళ్ళు కట్టాలన్నారు. వాళ్ళు కాదు నేనే కడతా అని కేసీఆర్ కడితే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. పనిలేని వాళ్ళు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడతారి మండిపడ్డారు. పని లేక గాడిద పళ్ళు తోమారు అనే వాళ్ళు.. ఇప్పుడు అదే మాటలు మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గురించి నిపుణులు సలహాలు మేరకు పనులు చేస్తామన్నారు. మేము చేసిన అప్పులో.. అప్పుల కోసం కట్టినవే ఎక్కువ అన్నారు. 36 వేల కోట్లు అప్పులకు కట్టిన్నామని తెలిపారు. బడ్జెట్ లో పొందుపరిచిన మేరకు అప్పులు తెస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు అనేది చూస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా బడ్జె పెడతామన్నారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళ జాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.

# రాష్ట్రంలో 65 అడ్వాన్స్ లెర్నింగ్ సెంటర్లు

**మొదటిపేజీ తరువాయి**

శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకెలుతున్నట్లు తెలిపారు. 30 కోట్ల నిధులతో 478 ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టి, 99 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో గ్రంథాలయాల అభివృద్ధికి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో 984 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి గా స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా కోకో కోలా అనే బహుళ జాతి కంపెనీ తీసుకోని వస్తున్నామని అన్నారు. చిన్న సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు తీసుకోని వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒక చిన్న ఐటీ సంస్థ సైతం అతి త్వరలో మంథనిలో ఏర్పాటు కాబోతుందని, 50 మంది యువతకు నెల రోజుల లోపు ఉపాధి కల్పుతుందని అన్నారు.

**పుర పాలనలో మార్పు కనిపించాలి**

మంథని మున్సిపాలిటీ పురపాలక పాలక వర్గం పాలనలో ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించాలని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథని పురపాలక కార్యాలయంలో నిర్వహించిన పాలక వర్గం సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, అధికారులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీలో అవినీతి రహిత పాలన అందించాలన్నారు. ప్రజలు హర్షించే విధంగా కౌన్సిలర్లు పనిచేయాలన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చే దిశగా వెంటనే మున్సిపల్ కార్యాలయంలో ఒక హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. మంథని డంపింగ్ యార్డుకు వెంటనే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి తరలించాలని మంత్రి ఆదేశించారు. వానాకాలం దృష్ట్యా పారిశుధ్య సమస్య లేకుండాచూడాలన్నారు. అపరిశుభ్రత కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. చెత్త తరలింపు రెగ్యులర్ గా జరగాలన్నారు. మంథని పట్టణంలో పెండింగ్ లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం టి.యూ.ఎఫ్.ఐ. డి.సి నుంచి ప్రత్యేకంగా 38 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 15 రోజుల వ్యవధిలో పనులు ప్రారంభం కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంథని పట్టణం ఎంట్రెన్స్ ఆర్చ్, నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం, ఆసుపత్రి నిర్మాణం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ నిర్మాణం, సమీకృత తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మంత్రి కలెక్టర్ ను కోరారు. మంథని పట్టణంలో వేర్వేరుగా వెజ్ , నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మంథని పట్టణంలో పచ్చదనం పెంచాలన్నారు. మంథని పట్టణ వ్యాప్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి సూచించారు.




**నైపుణ్యం పెంపుతో ఆదాయం**

నైపుణ్యం పెంచుకోవడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవచ్చని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంథనిలో న్యాక్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ అందజేశారు. మంచి నైపుణ్యం ఉంటే దేశ,విదేశాలలో మంచి ఆదాయంతో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. యువతకు మంచి నైపుణ్యాలతో శిక్షణ అందించే దిశగా పెద్దపల్లిలో టాస్క్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. వేర్వేరు కార్యక్రమాల్లో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, ఎంపీపీ కొండ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ, మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, ఎంపీపీ కొండా శంకర్, జడ్పిటిసి టి.సుమలత, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పి.రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి ఆర్ డి ఓ రవీందర్ రాథోడ్, మంథని మున్సిపల్ కమిషనర్ జి.మల్లికార్జున స్వామి, జెడ్పీ సీఈవో నరేందర్, తహసిల్దార్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బీ.రజినీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక పురోగాభివృద్దే రాహుల్ గాంధీ లక్ష్యం

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్):**దేశ ఆర్థిక పురోగతి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో పనిచేస్తు న్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేస్తూ పేదరికంలో ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలన్నారు. రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఆయన జన్మదినం సందర్భంగా సరైన బహుమతిఇచ్చిన వారు అవుతామని అన్నారు. అనుక్షణం పేదల పక్షపాతిగా నిలుస్తూ అందే విధంగా దేశంలోని ఉన్న ప్రతి న్యాయం చేయాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఆయన విధానాల వల్లే బిజెపి వ్యతిరేక అన్నిటిని ఏకం చేసి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి అనుకున్న ఫలితాలను రాకుండా చేసి విజయవంతం చేశారన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో బిజెపి పార్టీకి పుట్టగతులు ఉండవనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హుందాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** తార్నాక డివిజన్, మానికేశ్వర్ నగర్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ నేత , లోక్ సభ ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు హాజరైన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి ఈ సందర్భంగా రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో దేశ ప్రగతి సాధిస్తుందని, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాజా రాష్, లింగయ్య, వెంకటేష్, రవి, నర్సింహా, ముత్యాలు, బ్రహ్మాజీ తదితరులు ఉన్నారు.



# తార్నాక డివిజన్ మానికేశ్వర్ నగర్‌లో పర్యటించిన డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** తార్నాక డివిజన్ మానికేశ్వర్ నగర్‌లో జీహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి.. బస్తీల్లోని పలు సమస్యలకు అక్కడికక్కడే తక్షణ పరిష్కారం చూపిన డిప్యూటీ మేయర్.. తార్నాక డివిజన్‌లోని మానికేశ్వర్ నగర్ లో బుధవారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నేత మోతె శోభన్ రెడ్డి పర్యటించారు. కాలి నడకన అధికారులతో కలిసి బస్తీ వాసుల సమస్యల్ని తెలుసుకుంటూ, విద్యుత్, నీటి, పారిశుద్ధ మరియు తదితర సమస్యలకు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా బస్తీ సమస్యల పరిష్కారం కోసం విచ్చేసిన డిప్యూటీ మేయర్ గారి పని తీరును ప్రశంసిస్తూ బస్తీవాసులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆశలత, డిప్యూటీ ఇంజనీర్ సువర్ణ, ఆర్ యు బి ప్రాజెక్టు అధికారి రేణుక, ఎంటమాలజీ ఎస్సీ దుర్గ ప్రసాద్, ఏ ఎం ఓ హెచ్ రజనీకాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్, HMWSSRB డీజీఎం సరిత, కృష్ణ ప్రసాద్, TGSPDCL AE శ్రీకాంత్ రెడ్డి ఇతర అధికారులు పలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు మట్టితో చేనుకు పుష్టి

- ధర్మోజి గూడెం గ్రామ రైతులు కొంతం బుచ్చిరెడ్డి, కొంతం నరసింహారెడ్డి, సుర్కంటి లింగారెడ్డి
- చెరువుల నుంచి మట్టిని తీసి పంట పొలాల్లో వేసుకుంటే రైతులది తప్ప
- సేద్యం చేస్తున్న రైతులపై కొంతమంది బ్లాక్ మేయిలర్ల అరాచకాలు ఏందని రైతుల ప్రశ్న
- వివక్షత చూపించే బ్లాక్ మెయిలర్స్‌పై కఠిన చర్యలు తీసుకొని రైతులను బతికించాలని ధర్మోజి గూడెం రైతుల ఆవేదన

**చౌటుప్పల్ జూన్ 19(నినాదం న్యూస్) :** పంట భూముల్లో సేంద్రియ పదార్థం తక్కువగా ఉండటం, వర్షపునీటిని నిలుపుకునే సామర్థ్యం తగ్గుతుండటంతో రైతులకు సరైన దిగుబడులు రావడం లేదు. మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో విపరీతంగా రసాయన ఎరువులు వినియోగించటం వలన భూసారం తగ్గిపోతుంది. అందుకే చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లక్కారం ధర్మోజి గూడెం గ్రామ రైతులు లక్కారం చెరువు మట్టిని విరివిగా వాడుకోవాలసిన అవసరం ఉండడంతో తమ పొలాలలో చెరువు మట్టిని కొట్టుకుంటున్నామని దీనిని అదునుగా తీసుకొని కొంతమంది రైతులను చెరువు మట్టిని ఎలా కొట్టుకుంటున్నారు అని బ్లాక్మెయిల్ చేస్తున్నారని చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కొంతం బుచ్చిరెడ్డి, కొంతం నరసింహారెడ్డి, సుర్కంటి లింగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ..ప్రస్తుతం చౌటుప్పల్ మండల వ్యాప్తంగా రెండు సంవత్సరాల నుండి వేసవికాలంలో లక్కారం చెరువుల్లో నీరు అడుగంటి పోవడంతో అట్టి చెరువులోని మట్టిని పంట భూముల్లో వేసుకుంటే రసాయన ఎరువులపై పెట్టే ఖర్చును వీలైనంతగా తగ్గించుకోవాలనే ఉద్దేశంతో సాగుకు అనుకూలంగా ఉంటుందని పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతులు ప్రస్తుతం అడుగంటిపోయిన లక్కారం ఎండిన చెరువు 2 నుంచి 3 అడుగుల మేర పేరుకుపోయిన మట్టిని పంట భూముల్లో వేసుకొని వాడుకుంటే మంచిదనే ఉద్దేశంతో ట్రాక్టర్లతో తమ సొంత ఖర్చులతో మట్టిని తరలించు కుంటున్నామని అన్నారు. వ్యవసాయాన్ని బతికించాలనే సదుద్దేశంతో పంట లు పండించుకో వాలని అనుకుంటున్న మా రైతులపై కొంతమంది బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులపై ఇంత వివక్ష చూపిస్తున్న బ్లాక్ మేయర్స్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాపోయారు. చెరువు మట్టితో కలిపి మా వ్యవసాయ భూమిలో అప్పటికే ఉన్న మట్టితో ఇది కలిసిపోయి పంట సాగుకు అనుకూ లంగా మారుతుందనే ఉద్దేశంతో వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం కొనసా గిస్తున్న మాపై ఎందుకు ఇంత వివక్షత చూపిస్తున్నారని సమాజంలో మంచి చెడును విశ్లేషించే వారే మాపై కక్ష కడుతున్నారని ఆరోపించారు.గత ఏడాది వేసవికాలంలో చౌటుప్పల్ మండలంలోని చెరువులన్నీ అడుగంటి పోయా యని ఈ సంవత్సరం కూడా వర్షాలు లేక మొత్తం చెరువులన్నీ అడుగంటి పోవడంతో చౌటుప్పల్ మండల వ్యాప్తంగా రైతులు ఆందోళన చెందుతు న్నారని తెలియజేశారు. ఒకప్పుడు నీరు ఎండిపోయినప్పుడు చెరువుల నుంచి మట్టిని తీసి పంట పొలాల్లో వేసుకునేవారని. ఇప్పుడు ఈ పద్ధతి పాటిస్తే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. అసలు చెరువు మట్టి పంట పొలాల్లో వాడితే రెండు రకాల ప్రయోజనాలు కలుగుతాయని. వర్షాలు పడ్డప్పుడు ఈ నీటితో కలిసి పోషక విలువలు కలిగిన సారవంతమైన మట్టి మొత్తం వచ్చి చెరువులోకి చేరుతుందని. ఈ మట్టితో చెరువు నిండుతుందని. వేసవిలో నీళ్లు తక్కువగా ఉండటం వలన ఈ మట్టిని పూడిక తీయడం వలన మళ్లీ వచ్చే ఏడాది చెరవులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందే తప్ప తగ్గదని ఎక్కువ నీళ్లు నిలిచే అవకాశం ఉంటుందని. తద్వారా నీటి లభ్యత పెరుగుతుండడం అనడంలో సందేహం లేదన్నారు. ఇక చెరువు నుంచి తీసిన మట్టిని పంట పొలాల్లో వేయడం ద్వారా ఆ పొలాలు సారవంతం అవ్వడమే కాకుండా. చెరువు మట్టిలో ఉండే ఆల్గే వల్ల నత్రజని ఎక్కువగా అందు తుంది. దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు.చెరువు మట్టిని పొలాల్లో వేయడం ద్వారా పొలాన్ని ఆమ్లా, క్షార గుణాలతో తటస్థంగా మార్చు కోవచ్చని నేల గుల్లబారుతూ మురుగు నీటి పారుదల మెరుగవుతుందని సూక్ష్మ, స్థూల పోషకాల స్థాయిలు పెరగడమే కాక. ముఖ్యంగా నత్రజని స్థాయిలు పెరుగుతాయని తద్వారా మట్టితో పాటు సేంద్రియ ఎరువులను కూడా కలిపి పొలంలో వేసుకోవడం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చని సదుద్దేశంతో రైతులు గచ్చంతరం లేక చెరువు మట్టిని వినియోగించుకుంటున్నారని దీనిని ఆసరా తీసుకొని కొంతమంది మాపై కక్ష సాధింపు చర్యలకు చేపడుతుంటే రైతుల గోసలు ఎవరికి చెప్పుకో వాలో అర్థం కాలేని స్థితిలో పట్టణాలకు పైన వెళుతున్నారని వాపోయారు. రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే ఈ భారతదేశంలో రైతులు పంటలు పండించుకోవద్దని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు మాపై దయవుంచి మాపై వివక్షత చూపించే బ్లాక్ మెయిలర్స్ పై కఠిన చర్యలు తీసుకొని రైతులను బతికించాలని ఈ సందర్భంగా కోరారు.







## పార్లమెంట్ ప్రతిపక్ష నేత జన్మదిన సంబరాలు



**ధర్మారం జూన్ 19 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ లోక్సభ నేత మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ధర్మారం అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు వేణుమాధవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాడే సూర్య నారాయణ దేవి జనార్ధన్, ఒరేం చిరంజీవి ఈదుల శ్రీనివాస్ తుమ్మల తిరు పతి కంసాని ఎల్లయ్య దేవి లావణ్య మెడవేణి హరీష్ గంధం అనిల్ తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**మల్లాపూర్, జూన్ 19 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్ట్ అడ్వకేట్ కొమిరెడ్డి కారమ్ చంద్ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మల్లాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు, ఓబీసీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప అధ్యక్షులు తెలు నరేష్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలివేరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బిమన్న, ప్రధాన కార్యదర్శి పుప్పాల వినోద్, సీనియర్ నాయకులు ఉడిగిరి నర్సయ్య, గంగుల శ్రీనివాస్, ఎర్ర గంగారెడ్డి, యూత్ నాయకులు సంగ సందీప్ యాదవ్, వన్నెల అనిల్, సాయికిరణ్, హరీష్ పాల్గొన్నారు.

## మీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటా

- ప్రజాప్రతినిధులు చేసే ప్రజా సేవకు విరమణ లేదు : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- ఇచ్చిన నిధులను సద్వినియోగ బాధ్యత ప్రభుత్వ అధికారులదే
- నేను ఎన్నికైన కానించి నియోజకవర్గానికి 450 కోట్లు తెచ్చా
- కోదాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే నా ధ్యేయం



**మునగాల,జూన్ 19 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎలక బిందు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ముందుగా మండలంలో ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీటీసీలు, జడ్పిటీసీల కాల పరిమితి జులై 4వ తారీఖు తో ముగిస్తుండడంతో బహుశా ఇదే చివరి సర్వసభ్య సమావేశం కావచ్చు.... మీరందరూ దిగులు పడాల్సిన అవసరం లేదు పదవి లేకున్నా ప్రజాసేవలో ముందు ఉండొచ్చు. మీ మీ గ్రామాల సమస్యలను సమిష్టి నిర్ణయంతో లిఖితపూర్వకంగా వివరంగా నాకు తెలియజేయండి. ఆ సమస్య పరిష్కారం కోసం, నిధులు విడుదల చేయటం కోసం తక్కువలో తక్కువగా నెల సమయం పడుతుంది. ఇది గమనించండి. ప్రజా సేవకు విరమణ లేదు. మరొక విషయం చెప్పదలుచుకున్న మీ మండలానికి సమస్యల పరిష్కారం కోసం విడుదల చేసిన నిధులు ఒక ఎత్తు అయితే, దాన్ని సరైన పద్ధతిలో వినియోగించడం అనేది ప్రభుత్వాధికారులుగా మీ చేతుల్లోనే ఉంది. చిత్తశుద్ధితో ఎంత నీటుగా చేస్తే అంత సంతృప్తి నాకు.... తద్వారా ప్రజలు సంతోషపడతారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చిన నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం జరిగితే మరొకసారి రెట్టింపు స్థాయిలో నిధుల మంజూరుకు పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తానని మీ అందరి ముందు హామీ ఇస్తున్న నేను ఎమ్మెల్యేగా పదవిలోకి వచ్చిన తర్వాత డిసెంబర్ 9 తర్వాత కోదాడ నియోజక వర్గానికి సుమారు 450 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో కోదాడ టౌన్ అండర్ డ్రైనేజ్ కోసం 250 కోట్లు వినియోగిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో, కోదాడ నియోజక వర్గ పరిధిలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో కఠినంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. కోదాడ నియోజకవర్గాన్ని తెలంగాణలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే దృడ సంకల్పంతో నేను ముందుకెళ్తున్నానని అన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, మండల పరిధిలోని ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra एक परिवार एक बैंक
**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**
కూకట్‌పల్లి బ్రాంచ్, హైదరాబాద్
హెడ్ ఆఫీస్: లోకమంగల్, 1501, శివాజీ నగర్, పూణె-5.

**స్వాధీనతా ప్రకటన (రూల్-8(1))**
**(స్థిరాస్తి కొరకు) సెక్షన్ 13(4) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 09.04.2024**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతైన **శ్రీమతి గోధిశాల సుప్రియ & శ్రీ మరగాని శ్యామ్ కిరణ్ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము రూ. 29,09,687/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఏడు మాత్రమే)** + లెక్కించని వడ్డీ, ఏవేని ఇతర ఖర్చులు మరియు వ్యయాలతో పాటు తిరిగి చెల్లించమని కోరడమైనది.

రుణగ్రహీతలు పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **18.06.2024**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** వారికి పైన తెలిపిన బకాయి మొత్తము క్రింద వర్తించును

**బ్యాంక్‌చే స్వాధీనం చేసుకొన్న మరియు బ్యాంక్‌కు తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు దిగువ విధముగా ఉన్నవి:** హైదరాబాద్, వెంగళ్‌రావ్ నగర్‌లోని ఎంసిహెచ్ నెం. 8-23-191/496, ఎల్ఐజి 144/సి లోని భూమి, నిర్మించబడిన భవనములో 4 గదులు కలుపుకొని 1036 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కొలత కలిగిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్/ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్/ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. భవనములు మరియు నిర్మాణములు కలుపుకొని.

ప్రదేశం: హైదరాబాద్
**తేది: 18.06.2024**
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఎసిపిసి-గన్‌ఫౌండ్రీ, మెజ్జనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్-500001.

**డిమాండ్ నోటీసు**

**(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు)**

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత & హామీదారు బ్యాంకు నుండి మీరు పొందిన రుణ సదుపాయములపై అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణములు **నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)**గా వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఆఖరిగా తెలియజేసిన చిరునామాలపై వారికి నోటీసు జారీ చేసినారు. కాని అవి బట్వాడ కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున ఈ బహిరంగ నోటీసు రూపములో వారికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు/నోటీసు తేది/ఎన్‌పిఎ తేది | ఆస్తుల వివరాలు/అమలు చేయబడుతున్న సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా | బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **శ్రీ బాబు హుస్సేన్ షేక్, తండ్రి: హుస్సేన్ షేక్, మరియు శ్రీమతి హసీన బాబు షేక్, భర్త: శ్రీ బాబు హుస్సేన్ షేక్,** ఫ్లాట్ నెం. పికెడబ్ల్యు-టి07-0112, టి07 బ్లాక్, ప్రావిడెంట్ కెన్‌వర్త్, పిల్లర్ నెం. 293 దగ్గర, టెంపుల్ లేన్, సబ్‌స్టేషన్ ఎదురుగా, భవాని కాలనీ, శివరాంపల్లి, రాజేంద్రనగర్-500030. **వ్యాపార చిరునామా:** శ్రీ బాబు హుస్సేన్ షేక్, తండ్రి: శ్రీ హుస్సేన్ షేక్, మెస్సర్స్ అర్మాన్ కన్‌స్ట్రక్షన్స్, ఫ్లాట్ నెం. 302, అన్సారి అపార్ట్‌మెంట్, కాల్సేక నాక మార్కెట్ రోడ్, రాజేష్ హోటెల్ పైన, కాల్వ వెస్ట్ థానె, మహారాష్ట్ర-400605. ఖాతా నెంలు. 40507250822 బ్రాంచ్: కాటెదాన్ (63782) డిమాండ్ నోటీసు తేది: 14.06.2024 ఎన్‌పిఎ తేది: 13.06.2024 | శ్రీమతి హుస్సేన్ బాబు షేక్, భర్త: శ్రీ బాబు హుస్సేన్ షేక్ మరియు శ్రీ బాబు హుస్సేన్ షేక్, తండ్రి: శ్రీ హుస్సేన్ పేరున ఉండి రిజిస్టర్డ్ ఆఫీస్ రాజేంద్ర నగర్ వద్ద రిజిస్టర్ చేయబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1634/2022, తేది: 04.02.2022 ప్రకారం కెన్‌వర్త్ బై ప్రావిడెంట్‌గా పిలువబడే అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ నందు "టి07" బ్లాక్‌లోని 980 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా నుండి 648.20 చ॥అ॥ల కార్పెట్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్‌తో కలుపుకొని 1 అంతస్తులోని డబుల్ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్ నెం. పికెడబ్ల్యు-టి07-0112గా గల యావదాస్తి. **సరిహద్దులు: ఫ్లాట్ పికెడబ్ల్యు-టి07- 0112లోని సరిహద్దులు: ఉత్తరం:** అపార్ట్‌మెంట్ నెం. పికెడబ్ల్యు-టి07-0111, **దక్షిణం:** అపార్ట్‌మెంట్ నెం. పికెడబ్ల్యు-టి07-0101, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్, **మొత్తం భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం:** ప్రేమావతిపేట్ రోడ్డు, **దక్షిణం:** వ్యవసాయ విశ్వ విద్యాలయంకు చెందిన భూమి, **తూర్పు:** సర్వే నెం. 129లోని అమ్ముడుకాని భూమి మరియు రింగురోడ్డు ఉనికిలో ఉన్నది, **పడమర:** భవాని కాలనీ & షెడ్స్ మరియు యజమానికి చెందిన మిగిలిన భూమి. | **14.06. 2024 నాటికి రూ. 26,42,811/- + దానిపై వడ్డీ, చార్జీలు & అనుషంగిక ఖర్చులు** |

తదుపరి చర్యలను తీసుకొనుటకు పూర్వము ప్రత్యామ్నాయముగా ఈ నోటీసు జారీ చేయడమైనది. కావున పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (ఎప్పుడైతే వర్తించునో)లను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించమని కోరుతూ, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.

**తేది: 19.06.2024,** ప్రదేశం: హైదరాబాద్,
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
**అస్సెట్ రికవరీ బ్రాంచ్**
నెం.249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్- 500038.

**సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువ వారికి: **రుణగ్రహీత:** మెస్సర్స్ మలినేని సాయమ్మ పౌల్ట్రీ ఫార్మ్ ప్రతినిధిగా ప్రొప్రైటర్: మలినేని సాయమ్మ, సర్వే నెం.634 మరియు 635/ఎఎ, బి.వి.రావు నగర్, చంతన్‌పల్లి, షాద్ నగర్ (పిఓ), రంగారెడ్డి జిల్లా- 509216. **హామీదారు-సహిత-తనఖాదారు: (1) శ్రీమతి మలినేని సాయమ్మ (హామీదారు) భర్త శ్రీ మలినేని సుబ్బారావు,** సర్వే నెం.634 మరియు 635/ఎఎ, బి.వి.రావు నగర్, చాతన్‌పల్లి (గ్రా), ఫరూఖ్ నగర్ (మం), షాద్ నగర్, రంగారెడ్డి (జిల్లా)- 509216. **హామీదారు-సహిత-తనఖాదారు: చిరునామా 1: (2) శ్రీ మలినేని సుబ్బా రావు (హామీదారు) తండ్రి ఎం.పెద్దన్న,** సర్వే నెం.633 మరియు 634, పౌల్ట్రీ కాంప్లెక్స్, బి వి రావు నగర్, చాతన్‌పల్లి (గ్రా), ఫరూఖ్ నగర్ (మం), షాద్ నగర్, రంగారెడ్డి (జిల్లా)- 509216. **చిరునామా 2: (2) శ్రీ మలినేని సుబ్బా రావు (హామీదారు) తండ్రి ఎం.పెద్దన్న,** 9-54/1, బి వి రావు నగర్, చాతన్‌పల్లి (గ్రా), ఫరూఖ్ నగర్ (మం), షాద్ నగర్, రంగారెడ్డి (జిల్లా)- 509216. **హామీదారు: శ్రీ గూడె వసంత రావు (హామీదారు) తండ్రి గురవయ్య,** 7-2/3, బి వి రావు కాంప్లెక్స్, చాతన్‌పల్లి (గ్రా), ఫరూఖ్ నగర్ (మం), షాద్ నగర్, రంగారెడ్డి (జిల్లా)- 509216.

సర్/ మేడం
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
నెం.1 చిరునామాదారు అయిన మీరు మా షాద్‌నగర్ బ్రాంచ్, హైదరాబాద్ నుండి దిగువ క్రెడిట్ సదుపాయాలను వినియోగించుకున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీ చెల్లించుటలో/ ఖాతాను సక్రమంగా నిర్వహించుటలో విఫలమైనారు. కావున ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనల ప్రకారం ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు 19.04.2023న నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి. మీ ఖాతా/లలోని బకాయి మొత్తం తేది: 30.04.2024 నాటికి **రూ. 61,63,477.79 (రూపాయలు అరవై ఒక్క లక్షల అరవై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఏడు మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** రావలసియున్నది.
పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీలో నెం. 1 నుండి బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ విధంగా ఉన్నవి.

| సదుపాయ రకము | ఖాతా నెంబర్ | తేది నాటికి రావలసిన బకాయి మొత్తం (రన్నింగ్ లెడ్జర్ బ్యాలెన్స్) (రూ.) | 30.04.2024 వరకు లెక్కించని వడ్డీ (రూ.) | బ్యాంకు ఖర్చు చేసిన వ్యయాలు/ చార్జీలు (రూ.) | 30.04.2024 నాటికి బకాయి మొత్తం (రూ.) |
|---|---|---|---|---|---|
| OCCAG | 109713046000044 | 50,92,894.79 | 10,25,583.00 | 45,000.00 | 61,63,477.79 |
| మొత్తం బకాయిలు | | 50,92,894.79 | 10,25,583.00 | 45,000.00 | 61,63,477.79 |

బ్యాంక్‌కు రావలసిన బకాయిలు లేదా చెల్లించాల్సిన నగదు తిరిగి చెల్లింపును సెక్యూర్ చేయుటకు **మెస్సర్స్ మలినేని సాయమ్మ పౌల్ట్రీ ఫార్మ్ ప్రతినిధిగా ప్రొప్రైటర్: మలినేని సాయమ్మ,** సర్వే నెం.634 మరియు 635/ఎఎ, బి.వి.రావు నగర్, చంతన్‌పల్లి, షాద్‌నగర్ (పిఓ), రంగారెడ్డి జిల్లా- 509216 వారు తేది: 18.03.2005న పత్రములను అమలుచేసినారు మరియు దిగువ తెలిపిన స్థిరాస్తి తనఖా రూపములో సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడింది:
**ఆస్తి 1: శ్రీమతి మలినేని సాయమ్మ భర్త శ్రీ ఎం.సుబ్బా రావుచే** యజమానింపబడుతున్న రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, చాతన్‌పల్లి గ్రామం, బి.వి.రావు నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 634, 635/ఎఎలోని 2 ఎకరాల విస్తీర్ణము గల భూమి, పౌల్ట్రీ ఫార్మ్ మరియు గృహం కలిగిన ఆస్తి. ఎస్ఆర్ఓ షాద్ నగర్ వద్ద సేల్ డీడ్ నెం. 323/2002 తేది: 25.01.2002 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ ప్లేస్, దక్షిణం: నసీరుద్దీన్ భూమి, తూర్పు: ఎ.రాఘవ రావు భూమి, పడమర: రోడ్డు.
**ఆస్తి 2: శ్రీ ఎం.సుబ్బా రావు తండ్రి శ్రీ ఎం.పెద్దన్నచే** యజమానింపబడుతున్న రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, చాతన్‌పల్లి గ్రామం, బి.వి.రావు నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 633, 634లలోని 2 ఎకరాల విస్తీర్ణము గల భూమి, పౌల్ట్రీ ఫార్మ్ కలిగిన ఆస్తి. ఎస్ఆర్ఓ షాద్ నగర్ వద్ద సేల్ డీడ్ నెం. 1876/1986 తేది: 11.09.1986 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సర్వే నెం.634లోని భూమి, తూర్పు: హనుమంత రావు భూమి, పడమర: తిరుపతమ్మ భూమి.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీచే అమలు చేయబడిన రుణపత్రముల నియమ నిబంధనల ప్రకారం **రూ. 61,63,477.79 (రూపాయలు అరవై ఒక్క లక్షల అరవై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఏడు మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** మరియు అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ & ఛార్జీలతో ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ, మీ బకాయిలను విడిపించుకోవలసిందిగా కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టం క్రింద హక్కులలో ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలను అమలు చేయుటకు మేము ముందుకు సాగెదము.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ వారి సమ్మతి లేకుండా పై సెక్యూరిటీలను తొలగించుట లేదా వ్యవహరించుట నుండి మీరు నిరోధించబడినారు/ నిషేధించబడినారు.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

**తేది: 29.05.2024**
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
**కూకట్‌పల్లి బ్రాంచ్**
2-22, బి.సి.పి కాంప్లెక్స్, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085.
ఫోన్: 91 040 2305 0547, 2305 0537 (ఫ్యాక్స్).
ఇ-మెయిల్: kukatp@bankofbaroda.com, వెబ్‌సైట్: www.bankofbaroda.com

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనముచేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఏలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ నల్రావుల శ్రీ దివ్య, భర్త: సుదర్శన రెడ్డి నల్రావుల, ఫ్లాట్ నెం. 208, భవ్యాస్ శ్రీ సూర్య అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 3, గౌతమి నగర్, నిజాంపేట్, మేడ్చల్, తెలంగాణ-90. ఖాతా నెం. 30560600003316 | మొత్తం బకాయిలు: తేది: 16.06.2024 నాటికి రూ. 8,93,000/- మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర అనుషంగిక ఖర్చులు | Reg. No: TS 08 JM 0715 Chassis No: MAKDF558FN4311725 Engine No: L12B47537643 Model: HONDA AMAZE MMC 1.2 VX MT (1-VTEC) BSVI Colour: Radiant Red Metallic MFG Month/ Year: 06-2022 | రూ. 7,20,000/- (రూపాయలు ఏడు లక్షలు ఇరవై వేలు మాత్రమే) | రూ. 72,000/- (రూపాయలు డెబ్బై రెండు వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

**ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియరీ అకౌంట్, ఖాతా నెం. 30560015181219, IFSC కోడ్ BARB0KUKATP (Fifth Letter - Zero) బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, కూకట్‌పల్లి బ్రాంచ్.**

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/**ఇ-వేలము తేది/రోజు/సమయం: 05.07.2024, శుక్రవారము ఉ. 11.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 04.07.2024, గురువారము సా. 04.00 గం.లలోగా,** ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును **తేది: 02.07.2024**న లేదా అలోగా **ఉ. 10.30 గం.ల నుండి సా. 04.00 గం.లలోగా** తనిఖీ చేసుకొనవచ్చును. (పార్కింగ్ యార్డు వద్ద **బ్రైట్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 484, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072).** ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి ఫోన్ నెం. **+91 99898 94455** వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు :**
1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచ్చు లేదా నిరాకరించుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును స్వీకరించుట/ నిరాకరించుట/వాయిదా/రద్దు చేయుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

**తేది: 19.06.2024,** ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## సంపాదకీయం

# పర్యావరణ విధ్వంసంపై యుద్ధం చేయాలి

ప్రపంచవ్యాప్తంగా విపరీత వాతావరణ పరిస్థితులు చూస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. చెట్లను నరికి వేస్తున్నాం. చెరువులను కాలువలను మింగేశాం. అడవులను విధ్వంసం చేశాం.వన్యప్రాణులను మింగేశాం. అందుకే వర్షాకాలంలో ఎండాకాలం చూస్తున్నాం. నైరుతి రుతుపవానాలు ప్రవేశించినా పూర్తి స్థాయి వర్షాల జాడలేకుండా పోయింది. భూమ్మీద రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, తుపానులు, పిడుగులు వంటి విపత్తులను పరిశీలిస్తే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశుల ఉనికి ఎలా ఉంటుందో ఏమో అనే సందేహం కలుగుక మానదు. వీటికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ కారణం ప్రకృతి విధ్వంసం..మానవ తప్పిదాలే అని చెప్పక తప్పదు. మనిషి తన స్వార్థంకోసం పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్నాడు. పుడమిని కాలుష్యమయం చేసి ప్రకృతి పట్ల తీసుకొన్న అనాలోచిత చర్యలు ఫలితమే ఈ విపత్తులు. విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం కూడా పర్యావరణాన్ని దబ్బతీస్తోంది. మానవుడు తనంతట తాను ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నా..పాలకులు చర్యలకు ఉపక్రమించడం లేదు. వరదలు,విపరీతమైన ఎండలు ప్రకృతి విధ్వంసం వల్ల..మానవ జనాభా విస్ఫోటనం వల్లనే అని తెలిసీ దిద్దుబాటు చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. అందుకే వానాకాలం ఎండలకు జనం పిట్టల్లా రాలడం అంటే ఎట్లుంటుందో ఇప్పుడు తెలుస్తోంది.జూన్ నెల సగం గడిచినా ఎండా, ఉక్కపోతలు తగ్గడం లేదు. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉత్తరం,దక్షిణం, పశ్చిమం,తూర్పు అని తేడా లేకుండా దేశమంతా తీవ్ర మంచినీటి సమస్యలను ఎదుర్కొంటోంది. ఉత్తర భారతంలోని చాలా ప్రాంతాల్లో అసాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున గుండెపోటు మరణాలూ సంభవించాయి. ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న కారణంగా దీర్ఘకాల రోగుల మరణాల శాతం పెరుగుతుందంటున్నారు. ఈ క్రమంలో మనమంతా ప్రకృతి విధ్వంసం, పర్యావరణ విధ్వంసం, కాలుష్యం వల్ల కలుగుతున్న అనర్థాలపై పాఠాలు నేర్చుకోవాలి. కనీసం ఇప్పటి నుంచి దిద్దుబాటు చర్యలను కఠినంగా అలవాటు చేస్తే ఓ వందేళ్లకు గానీ సమస్యకు పరిష్కారం దొరకదు. ప్లాస్టిక్ మన ఆరోగ్యానికి ప్రమాదమని తెలిసినా దీని వినియోగాన్ని తగ్గించుకోపోలేకపోతున్నాం. వీధులు, మురికి కాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. నదులు,సముద్రాల్లో కూడా ప్లాస్టిక్‌ను నింపేస్తున్నాం. భూము, సముద్రానలు ఓ డంప్‌యార్డుగా చేసేస్తున్నాం. ఇటువంటి ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భ జలాలు విషపూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణ కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతల్యత దెబ్బతిని దీని వలన తరచూ అడవులు కాలిపోతున్నాయి. ప్రతి సంవత్సరం 8 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్ సముద్రాలలో కలుస్తుంది. సముద్ర ఉపరితలంలో 40శాతం ప్లాస్టిక్ చెత్తతో కప్పబడి ఉన్నదని, ఇది ఇలా కొనసాగితే 2030 సంవత్సరం నాటికి సముద్రంలో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో వున్న జంతువులు, చేపలు శరీరంలోనికి ప్రవేశించి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. పెన్నుల నుండి ఎలక్ట్రానిక్ పరికరాలు, బొమ్మలు, ఆహార నిల్వకి ఉపయోగించే కవర్లు, ఆట వస్తువులు పి.వి.సి పైపులు, గ్లాసులు మొదలైన వస్తువులు ప్లాస్టిక్‌తోనే తయారవుతున్నాయి.ప్లాస్టిక్ చౌకగాను, సౌకర్యవంతంగా ఉండడం వలన మన జీవితంలో భాగంగా చేసుకున్నాం. ప్లాస్టిక్ వ్యర్థాల వలన మానవునికి, పర్యావరణకి వచ్చే ముప్పు అంతాఇంతా కాదు. ప్లాస్టిక్ మన జీవితాలని ఛిన్నాభిన్నం చేస్తున్నదని తెలిసినా ప్రభుత్వాలు వాటిని నిషేధించడం లేదు. ఉత్పత్తుల పై ఆంక్షలు విధించడం లేదు. దీనిపై ప్రపంచమంతా మేల్కోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేధించాలి. ప్లాస్టిక్ ఉత్పత్తలను నిషేధించాలి. పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్న చర్యలను నిషేధించాలి. అప్పుడే ఈ భూమ్మీద మనగలుగుతామని గుర్తించాలి. అందుకు ప్రజలుగా మనమంతా వ్యక్తిగతంగా శ్రద్ధ పెట్టాలి. ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించారు. ప్లాస్టిక్ వాడకాలను నిషేధించుకోవాలి. ప్రభుత్వాలు కూడా పర్యావరణం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలకు సిద్ధపడాలి. కఠిన చట్టాలను చేయాలి. మొక్కలను పెంచడం, చెట్లు నరకకుండా చూడడం, కొండలు,గుట్టలను పరిరక్షించడం , ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడం వంటి కఠిన చర్యలకు దిగాలి. ఢిల్లీసమీపంలో పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటోంది. గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గిపోతోంది. ఇవన్నీ అడ్డుకోవాల్సిఉంది. ఇందుకు ఓ కమిటీని వేసి అధ్యయనం చేయించాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. ఫ్రాన్స్ డిక్లరేషన్ తూచ తప్పకుండా అమలయ్యేలా చేయాలి. ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి. నిరంతరం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. సామాజిక మాధ్యమాలు, టివిలు, పత్రికల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రచారం చేయాలి. అప్పుడే సత్ఫలితాలను సాధించగలం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదో సవాల్ గా తీసుకుని పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.

# లోక్‌సభ స్పీకర్ పదవిపై తేల్చని బిజెపి

**అంతర్గతంగా పార్టీలో మంత్రుల చర్చ**

**డిప్యూటి కోసం పట్టుబడుతున్న ఇండి కూటమి**

**మోడీ చ్చించిన తరవాతే అభ్యర్థిపై స్పష్టత**

**న్యూఢిల్లీ, నినాదం:**
లోక్‌సభ స్పీకర్ సీటుపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ సారి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సీట్లు బీజేపీకి సొంతంగా రాకపోవడంతో? లోక్‌సభ అధ్యక్ష పదవిపై రాజకీయం నడుస్తోంది.సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో బలం పెంచుకున్న విపక్ష పార్టీలు.. ఈసారి స్పీకర్ ఎన్నికపై కన్నేశాయి. తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలన్న డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నాయి. ఒకవేళ అలా ఇవ్వకుంటే, స్పీకర్ ఎన్నిక నిర్వహించాలనే డిమాండ్‌ను గట్టిగా వినిపిస్తున్నాయి. దీంతో దశాబ్దాలుగా ఏకాభిప్రాయంతోనే జరుగుతున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి తెర పడుతుందా? అన్న చర్చ ఊపందుకుంది. ఇక ఈ నేపథ్యంలోనే ఎన్డీయే కూటమి నేతలు భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి, ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హ్యాట్రిక్ విజయం సాధించిన నరేంద్ర మోదీ.. మూడోసారి భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు సైతం పూర్తి అయ్యింది. దీంతో ఇప్పుడు లోక్‌సభ స్పీకర్ పదవిపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభ అధ్యక్ష పదవి ఏ పార్టీకి చెందిన వ్యక్తికి దక్కుతుందోనన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.స్పీకర్, డిప్యూటీ స్పీకర్ విషయంలో ఎన్డీయే పక్షాలతో పాటు విపక్షాల్లోనూ ఏకాభిప్రాయం సాధించేలా ఎలా కసరత్తు సాగించాలనే దానిపై మంత్రులు చర్చించారు. అలాగే డిప్యూటీ స్పీకర్ కావాలంటున్న విపక్షకూటమి డిమాండ్‌ను ప్రధాని మోదీకే వదిలేశారు. మోడీతో చర్చించిన తరవాతనే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎవరన్నదానిపై క్లారిటీకి రానున్నట్లుగా తెలుస్తోంది. ఇక లోక్‌సభ స్పీకర్ ఎన్నిక విషయంలో ఏకాభిప్రాయం కోసం ఎన్‌డిఎ గట్టిగానే ప్రయత్నిస్తోంది. విపక్షాలను ఒకతాటిపైకి తెచ్చి తాము అనుకున్న వ్యక్తికే అధ్యక్ష పదవి ఇవ్వాలని ప్రయత్నం చేస్తోంది. మరోవైపు ఎన్డీఏ కూటమిలో కీ రోల్ ప్లే చేస్తున్న టీడీపీ, జేడీయూ పార్టీలు స్పీకర్ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర కేబినెట్‌లో కూడా కీలకమైన హోంశాఖ, రక్షణ, ఆర్థిక, విదేశీ వంటి శాఖలన్నీ బీజేపీ తమ వద్దే ఉంచుకుంది. దీంతో స్పీకర్ పదవి ఎట్టి పరిస్థితుల్లో తమకు ఇవ్వాలని టీడీపీ, జేడీయూ కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈసారి ఇండియా కూటమి బలంగా ఉండటం, సభ వ్యవహారాలు నడపటం కీలకంగా మారడంతో? స్పీకర్ పదవిని బీజేపీకి చెందిన వ్యక్తికే ఇవ్వాలని కాషాయ పార్టీ హై కమాండ్ భావిస్తున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వారసులుగా బీజేపీ నేతలు ఆంధ్రప్రదేశ్‌కు దగ్గుబాటి పురందేశ్వరి పేరు బలంగా వినిపిస్తోంది. ఆమెతోపాటు ఒడిశా నుంచి బీజేపీలో చేరిన కటక్ ఎంపీ ఎంపీ భర్తృహరి మహతాబ్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా.. ఓం బిర్లానే మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా నియమించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఇక రాజ్యాంగ నిబంధనలు ప్రకారం కొత్త లోక్‌సభ మొదటి సారి సమావేశానికి ముందు స్పీకర్ పదవి ఖాళీ అవుతుంది. కొత్త



ఎంపీలతో ప్రమాణస్వీకారం చేయించడానికి సభలోని సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి నియమిస్తారు. ప్రొటెం స్పీకర్ రేసులో కాంగ్రెస్ సీనియర్ నేత కొడికున్నిల్ సురేశ్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఎనిమిది సార్లు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన సురేష్ పార్లమెంటరీ అనుభవం పరంగా అత్యంత సీనియర్ కావడం కలిసివచ్చే అంశం. మొత్తంగా ఎన్నికలో 233 స్థానాల్లో గెలుపొందిన విపక్ష ఇండియా కూటమి.. డిప్యూటీ స్పీకర్ పదవి విషయంలో తగ్గేదేలే అంటోంది. లేదంటే స్పీకర్ ఎన్నిక జరగాల్సిందేనన్న డిమాండ్ వినిపిస్తోంది.

# 20.6లక్షల గృహాలు మంజూరైతే 6.8లక్షల నిర్మాణాలు

**13.8 లక్షల ఇళ్ళను పూర్తి చేయలేక పోయిన గత ప్రభుత్వం**

**5లక్షల ఇళ్ళు పనులే ఇంకా మొదలు కాలేదు**

**గృహ నిర్మాణం విషయంలో పేదలకు తీరని నష్టం**

**రాష్ట్ర గృహనిర్మాణ,సమచార శాఖ మంత్రి కె.పార్ధసారధి**

**అమరావతి,జూన్19:**
దారితప్పిన గృహనిర్మాణ వ్యవస్థను గాడిలో పెట్టి సకాలంలో ఇళ్ళు నిర్మించి ఇస్తామని మంత్రి పార్ధసారధి అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ,సమచార శాఖ మంత్రి కె.పార్ధసారధి తెలిపారు. గృహ నిర్మాణ పథకాల్లో అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం పేదలకు తీరని నష్టం కలిగించిందని అన్నారు.అంతేగాక 2019`2024 కాలంలో రాష్రానికి 20 లక్షల 60 వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని మంత్రి పార్ధసారిది అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం 2019`204 కాలంలో రాష్ట్రానికి 20లక్షల 60వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని 13.8 లక్షల ఇళ్ళను పూర్తి చేయలేదని వాటిలో సుమారు 5లక్షల ఇళ్ళ నిర్మాణం అసలు మొదలే కాలేదని అన్నారు.పేదల గృహ నిర్మాణం విషయంలో అస్తవ్యస్థ విధానాలతో పేదలకు తీరని నష్టం కలిగించిందని చెప్పారు.2014`19 కాలంలో గృహం యూనిట్ విలువ 2లక్షల 50వేల రూ.లుగా ఉండగా దానిని గత ప్రభుత్వం లక్షా 80వేల రూ.లకు తగ్గించిందని గుర్తు చేశారు. ఎస్సి,ఎస్టిలకు యూనిట్ విలువ 2లక్షల రూ.లకు అదనంగా మరో లక్ష రూ.లు సహాయం కలిపి 3లక్షల రూ.లు వరకూ సాయం అందేదని కాని గత ప్రభుత్వం యూనిట్ విలువను తగ్గించడంతో లబ్దిదారులు చాలా వరకూ నష్ట పోవడమే గాక గృహ నిర్మాణ పథకాలు కుంటుపడ్డాయని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు. దేశంలో గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణం విషయంలో 45 లక్షల గృహాలను నిర్మించి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలవగా 37 లక్షల ఇళ్ళు నిర్మించి మధ్యప్రదేశ్ ద్వితీయ స్థానంలోను,33లక్షలతో బీహార్ తృతీయ స్థానంలోను,31 లక్షల ఇళ్ళు నిర్మించి ఉత్తరప్రదేశ్ నాల్గవ స్థానంలోను నిలిచిందని గృహ నిర్మాణ,సమాచారశాఖ మంత్రి కె.పార్ధసారధి పేర్కొన్నారు. 2014`19లో చంద్రబాబు సియంగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సుమారు 4.43 గృహాలను నిర్మిస్తే వాటికి చెల్లించాల్సిన 933 కోట్ల రూ.ల బిల్లులను గత ప్రభుత్వం చెల్లించ లేదని మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(అర్బన్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 18వేల 173 కోట్ల రూ.లను ఇస్తే వాటిలో 2వేల 913 కోట్ల రూ.లను గత రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుందని అంతేగాక రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన 1306 కోట్లను ఇవ్వలేదని మొత్తం కలిపి 4వేల 219 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయక పోవడంతో 7శాతం పెనాల్టీ కింద 28 కోట్ల రూ.లు కేంద్రానికి చెల్లించాల్సి వచ్చిందని చెప్పారు.అదే విధంగా పియం ఆవాస్ యోజన(గ్రామీణ్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 1018 కోట్ల రూ.లు ఇవ్వగా వాటిలో రూ.270 కోట్లను గత ప్రభుత్వం వాడేసుకోవంతో పాటు రాష్ట్ర వాటాగా చెల్లించాల్సిన రూ.269 కోట్లను ఇవ్వలేదని వెరసి 539 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయాల్సి ఉందన్నారు.గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణ పథకాలకు కేంద్రం నుండే అధిక నిధులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం నిధులు చాలా నామ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలకు అనువుగాని స్థలాలను అనగా స్మశాన వాటికలు, చెరువులు,కొండవాలు వంటి ప్రదేశాలను సేకరించి కోట్లాది రూ.లను దుర్వినియోగం చేయడం జరిగిందని 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరణ చేశారా లేదా అనేది విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు.గృహ నిర్మాణ కాలనీలు,లేఅవుట్లలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఉపాధి హామీ, అమృత్ పథకాల నిధుల అనుసంధానంతో పనులు పూర్తి చేస్తామని మంత్రి పార్ధసారధి తెలిపారు. పట్టణ ప్రాంత లబ్దిదారులకు 2014`19 కాలంలో నిర్మించిన 90శాతం పైగా పనులు పూర్తయిన టిడ్కో గృహాలను గత ప్రభుత్వం లబ్దిదారులకు ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని మంత్రి పార్ధసారధి ఎద్దేవా చేశారు.అయితే ఆ గృహాలను షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించడంతో అవి ఐదేళ్ళయిన చెక్కు చెదరకుండా ఉన్నాయని మిగతా పనులు పూర్తి చేసి వాటిని త్వరిత గతిన లబ్దిదారులకు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.జర్నలిస్టుల ఇళ్ళ పంపిణీ పక్రియను వేగవంతం చేస్తాం:మంత్రి పార్ధసారధి రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు అందించే పక్రియను వేగవంతం చేసి సకాలంలో ఇళ్ళ స్థలాలు అందించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ,సమచార శాఖా మాత్యులు కె.పార్ధసారధి హామీ ఇచ్చారు.

# గ్రామీణ సమస్యలపై తక్షణ చర్యలు

**అధికారులకు దిశానిర్దేశంచేసిన డిప్యూటి సిఎం-మూడు నెలల తరవాత మళ్లీ సమీక్షిస్తానని వెల్లడి**

విజయవాడ : గ్రామాలలో మౌలిక వసతులు, రోడ్లు నిర్మాణం, మంచినీటి ఎద్దడి నివారణ వంటి అంశాలపై ఐఏఎస్ అధికారులకు డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పలు సూచనలు చేశారు.ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మూడు నెలల తర్వాత పనుల పురోగతిపై పునఃసమీక్ష చేస్తానన్నారు. ఈ మూడు నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హితవు పలికారు. డిప్యూటీ సీఎంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అధికారిక పత్రాలపై ఆయన సంతకం చేశారు. ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానించే నిధుల మంజూరు, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణ ఫైళ్లపై ఉపముఖ్యమంత్రిగా తొలి సంతకాలు చేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం పవన్ కల్యాణ్ ఆయా శాఖలకు సంబంధించిన పనులను చకచకా ప్రారంభించారు.

## పల్లె ఆణిముత్యం

# ప్రతిభకి దక్కిన డాక్టరేట్..

**-నిరుపేద కుటుంబంలో పుట్టి అరుదైన గౌరవం సాధించిన పేదింటి బిడ్డ**




**ములుగు, నినాదం:**
ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులలో ప్రతిభకి కొదవ లేదు అని నిరూపించాడు ములుగు జిల్లా వాజేడు మండలంలోని కుగ్రామం అయిన చిన్న గొల్లగూడెంకి చెందిన ముత్యాల స్వామి, విజయ దంపతుల కుమారుడు ముత్యాల వరప్రసాద్. వారిది రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద గీత కార్మిక కుటుంబం.. ఆ స్థాయి కుటుంబం వచ్చి నుండి పరిశోధనలు చేసి డాక్టరేట్ పొంది అందరి మన్ననలు పొందుతున్నాడు.

ప్రసాద్ తన గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు, ఇంటర్మీడియట్, డిగ్రీ భద్రాచలం ప్రభుత్వ ప్రభుత్వ కళాశాలల్లో చదివాడు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిలో ఎంఎస్‌సి జియోఫిజిక్స్ పూర్తి చేశాడు. అనంతరం తన పరిశోధనను (ఎన్జీఆర్ఐ) నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్‌గా మొదలు పెట్టి రెండేళ్ల తరువాత నేషనల్ సెంటర్ ఫర్ ఎర్త్ సైన్స్ స్టడీస్, తిరువనంతపురంలో ప్రాజెక్ట్ అసోసియేట్‌గా చేరి దక్షిణ భారత భూపొరలలో గల షియర్ జోన్స్, వాటి స్వభావం, స్థానికత వంటి వివిధ 'అంశాలలపై జియోఫిజికల్ డేటా ఆధారంగా సమగ్ర పరిశోధన చేశాడు. వాటికి గానూ కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అతనికి డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా అందరి మన్ననలు పొందిన డా.ప్రసాద్ తన పరిశోధనలను ప్రోత్సహించిన గైడ్ ప్రొ.చంద్రప్రకాశ్ దూబే(ఐఐటి, ఖరగ్‌పూర్, తల్లిదండ్రులు ముత్యాల స్వామి, ఉదయ, భార్య భార్గవి, బాబాయ నర్సింహులు, స్నేహితులు సాగర్, మహేందర్, రాజు, సతీష్ ,లకు కృతజ్ఞతలు తెలియజేశాడు. తన థీసిస్‌ను తన గ్రామానికి అంకితం చేస్తున్నట్లు తెలిపాడు.

## (ఆధ్యాత్మిక చింతన )

# పెద్దల ఆశీస్సులే బాలలకు శ్రీరామరక్ష!



మనిషి ఏకాకిగా మనలేడు. విజయం సాధించినప్పుడు ఆనందం పంచుకునేది, బాధ కలిగినప్పుడు సాంత్వన కలిగించేది` బంధుమిత్రుల ఆప్తకదంబమే.ఆత్మీయులైన పెద్దల ఆశీస్సులే బాలలకు శ్రీరామరక్ష. బాల్యం వికసించడానికి తల్లిదండ్రుల అండదండలు కలిసివస్తాయి. బడిలో స్నేహితులు తోడుంటారు. గురువులు పాఠ్యాంశాలు బోధిస్తారు. ఆటపాటలకు తోటి బాలలు కలిసివస్తారు. బంధువుల రాకపోకలు ఉత్తేజపరుస్తాయి. ఈ ఆప్తకదంబం సహకారంతోనే బాల్యం అర్థవంతమవుతుంది.యౌవనంలో మిత్రబృందం సహకారం తోడవుతుంది. స్నేహ సౌరభం యువతను ఉత్సాహపరుస్తుంది. మంచి మిత్రుల మధ్య అర్థవంతమైన చర్చలు జరిగి ఆలోచనా పరిధి విస్తరిస్తుంది. వివాహానంతరం భార్యాభర్తల కుటుంబాల కలయికతో ఆప్త కదంబం మరింత విస్తరిస్తుంది. మూడుముళ్ల బంధంతో సంతానం వృద్ధిచెంది మూడు తరాల ఆప్తకదంబం ముచ్చట గొలుపుతుంది.ఆప్తకదంబమే వృద్ధాప్యంలో ఆరోగ్య ప్రదాత. అది మలిసంధ్యలో మానసిక బలం. గతంలో దరి చేర్చుకున్న ఆత్మీయులు వృద్ధాప్యంలో ఆసరా అవుతారు. మనిషి మరణించాక జీవించేది ఆత్మకదంబం అంతరంగంలోనే.సత్యం తల్లి, జ్ఞానమే తండ్రి, ధర్మం సోదరుడు, దయాగుణం స్నేహితుడు, శాంతం సహధర్మచారిణి, క్షమాగుణం కుమారుడిగా భావించాలి. సత్యం, జ్ఞానం, ధర్మం, దయ, శాంతం, క్షమ అనే ఆరు మంచి లక్షణాలను ఆత్మబంధువులుగా చేసుకుని జీవనం సాగించాలన్న హితోపదేశం సర్వులకూ అనుసరణీయం.

# జూపార్క్ తరలింపు పుకార్లే మోహన్ పర్గేన్

**హైదరాబాద్:**
హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను షాద్ నగర్‌కు తరలిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అది పూర్తి అవాస్తవమని పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ చీఫ్ మోహన్ పర్గేన్ తెలిపారు. జూపార్క్ తరలింపు పక్రియ అంత సులువుగా జరగదని, ఈ ఊహాగానాలన్నీ పుకార్లు మాత్రమేనని కొట్టిపారేశారు. వాటికి సంబంధించిన నూతన స్థల ప్రతిపాదనల అనుమతులు, నిర్ణయాలు సెంట్రల్ జూ అథారిటీ ఢిల్లో నుంచి తీసుకోవాలన్నారు. జూను తరలించడం ఆచరణాత్మకంగా చాలా సవాలుతో కూడుకున్నదని చెప్పారు. 1963లో స్థాపించిన ఈ జూ పార్క్ ఇటీవలే 60 ఏళ్లు పూర్తి చేసుకున్నదని తెలిపారు. ఇప్పటివరకు లక్షల మంది సందర్శకులకు ఆహ్లాదం పంచిన ఈ పార్క్ ప్రస్తుతమున్న చోటినుంచి మరే ఇతర ప్రదేశానికి తరలించాలనే ప్రతిపాదన కూడా తమకు లేదన్నారు.

# సునీత లక్ష్మారెడ్డి X కొండా సురేఖ...!

**కొల్చారం జూన్ 19( నినాదం న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ నూతన భవనస్త్ర ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, దుస్తులు పంపిణీ చేయడానికి వచ్చిన అటవీ పర్యావరణ, ధర్మాదాయ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు చేదు అనుభవం. బడిబాట కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీపీ జడ్పిటిసి తోపాటు, ఎంపీటీసీలకు, ప్రోటోకాల్ పాటించకుండా కార్యక్రమం చేపట్టడంతో కాంగ్రెస్ నాయకులకు, బి ఆర్ ఎస్ నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఒకవైపు బీఆర్ఎస్ నాయకులు, జై తెలంగాణ అంటూ జై సునీతమ్మ అంటూ నినాదాలు చేయగా,, మరోవైపు కాంగ్రెస్ నాయకులు జై కాంగ్రెస్ జై రాజన్న, అంటూ నినాదాలు చేశారు. తదనంతరం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ భవన%శీ% ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకుండా ఆవుల రాజిరెడ్డి గుమ్మడికాయ కొట్టగా, మంత్రి చేతుల మీదుగా జరిగే కార్యక్రమం ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన





నాయకుని చేతుల మీదుగా జరగడం ఏంటని ఎమ్మెల్యే మంత్రితో వాదించారు. ఎంపీపీ చాంబర్ రిబ్బన్ కటింగ్లో భాగంగా మంత్రి కొండా సురేఖ ముందుకు వెళ్లగా ఆమెతో పాటు వెళుతున్న సునీత లక్ష్మారెడ్డి స్థానిక ఎంపీపీ జడ్పీటీసీలను వెనుకకు తోస్తూ కాంగ్రెస్ నాయకులు ముందుకు వెళ్లిపోవడంతో అసహనం వ్యక్తం చేసిన ఎంపీపీ మంజుల, జడ్పిటిసి మేఘమాల అక్కడే నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి ఆంజనేయులు, సోమన్న గారి రవీందర్ రెడ్డి వారిని సముదాయించి ముందుకు తీసుకువెళ్లారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ తో పాటు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎంపీపీ, జడ్పిటిసి సైతం కార్యక్రమంలో పాల్గొని బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి, మల్లేశం గౌడ్, టిఆర్ఎస్ నాయకులు గౌరీ శంకర్ గుప్తా, ముత్యం గారి సంతోష్ కుమార్, కోరబోయిన కాశీనాథ్, నరేందర్ రెడ్డి, యాద గౌడ్, బాగా రెడ్డి, రాజా గౌడ్, తుంకులపల్లి సంతోష్ రావు, రవితేజ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ మెజార్టీ అందించిన ప్రజల కోసం ఐదేళ్లపాటు అభివృద్ధికి కృషి చేస్తాలి

### -చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 నినాదం న్యూస్:** చేవెళ్ల పార్లమెంటు సభ్యులుగా భారీ మెజార్టీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది, అనంతరం కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్ లో పౌరసన్మానం కార్యక్రమంలో భాగంగా ఎంపీ గారిని సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ అసెంబ్లీ ప్రజలు, పౌరసన్మానం కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన, బీజేపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేసిన, వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వద్ల నందు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు సదానంద బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం

### -షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లాలో చదువుకొనుచున్న యస్.సి. విద్యార్థినీ/విద్యార్థుల కొరకు 2024-25 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద ఇంగ్లీష్ మీడియం 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థినీ/ విద్యార్థుల నుండి రెండవ దఫా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 5వ తరగతి లో (రెసిడెన్షియల్) (91) సీట్లకు గానూ మొదటి విడతలో (23) సీట్లు భర్తీ అయిన తర్వాత మిగిలియున్న (68) సీట్లకు ఇదివరకు దరఖాస్తు చేసుకోని వారు అర్హులైన



యస్.సి. విద్యార్థినీ / విద్యార్థులు జూన్ 26 వరకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృధి అధికారి కార్యాలయము, రూమ్ నెంబర్. (%ఖీ%-10), ఒకటవ అంతస్తు, న్యూ కలెక్టర్ కాంప్లెక్స్, కార్యాలయము నందు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటన తెలిపారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లాకు నూతనంగా నియమింపబడ్డ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రమేష్ కౌన్సిలర్లతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాలే గాయత్రి లక్ష్మణ్, శ్రీదేవి సదానంద్ రెడ్డి, చింతకింది రామస్వామి, రాములు, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, నాయకులు మాలే లక్ష్మణ్, మోముల రాజ్ కుమార్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బీజాపూర్ హైవే పనుల ప్రారంభించి ప్రజల ప్రాణాలు కాపాడండి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 నినాదం న్యూస్:** హైదరాబాద్ – బీజాపూర్ హైవే లోని అప్ప జంక్షన్ నుండి మన్నేగుడ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు ఐదు సంవత్సరాల క్రితం మంజూరు అయినప్పటికీ నేటివరకు ఎలాంటి పనులు మొదలుపెట్టలేదని దీనివల్ల అప్ప జంక్షన్ నుండి మన్నెగుడ ప్రయాణించే ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కావున ఈ యొక్క రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనూ×%) రీజనల్ మేనేజర్ నాగేశ్వర్ రావు గారిని కలిసి కోరిన చింపూల సత్యనారాయణ రెడ్డి. దీని పై స్తానుకులంగా స్పందించిన రీజనల్ మేనేజర్ గారు త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారనీ తెలిపారు.

## ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జూన్ 19, ( నినాదం న్యూస్) :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను కూకట్ పల్లిలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెపిహెచ్బి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు, రమ్య గ్రౌండ్ లో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడో యాత్ర, న్యాయ యాత్ర నిర్వహించడం ద్వారా దేశంలో బిజెపిని తలదన్నే పార్టీగా కాంగ్రెస్ ను నిలపడంతో పాటు ఇండియా కూటమి బలాన్ని పెంచారని అన్నారు. ఆయన అనుకుంటే గతంలోనే ప్రధానమంత్రి అయ్యేవారు కానీ ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులో తప్పకుండా ప్రధానమంత్రి పీఠం ఎక్కుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చురాజు, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, మేకల మైకేల్, ఫణి కుమార్, బాబ్జి కుమార్, నల్లికాంత్ చౌదరి, శివ చౌదరి, నాగమల్లేశ్వర రావు, రాజు ముదిరాజ్, నితీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, సోను, మహిళా నాయకురాలు బండి సుధ, సంధ్యారాణి, బోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహా నంది అవార్డు గ్రహీత తోడేటి సత్యం ముదిరాజ్ కు సన్మానం

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా హనుమకొండ లో జరిగిన తెలంగాణ సాహితీ సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డు జాతీయ నంది పురస్కారంను తోడేటి సత్యం ముదిరాజ్ సొంతం చేసుకోవడం గర్వకారణంగా ఉన్నదని ప్రకృతి ప్రేమికుడు సమాజ సేవకుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. ముదిరాజ్ ముద్దు బిడ్డ నిరంతరం జాతి అభివృద్ధి, ఐక్యత కోసం కృషి చేస్తున్న తోడేటి సత్యం ముదిరాజ్ కు "జాతీయ మహ నంది" అవార్డు అందుకోవడం జాతికి గర్వంగా ఉన్నదని పేర్కొన్నారు. బుధవారం ప్రకృతి ప్రేమికుడు సమాజ సేవకుడు కొలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ మహానంది అవార్డు గ్రహీత తోడేటి సత్యం ముదిరాజ్ క సన్మానం చేసి అభినందనలు శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం కొలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉన్నత స్థానానికి ఎదిగిన జాతి బిడ్డలను గౌరవించుకోవడం మన ధర్మం అని సత్యం ముదిరాజ్ సేవలను కొనియాడారు. జాతీయ మహానంది అవార్డు గ్రహీత తోడేటి సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ ఉన్న ఊరికి ,కన్న తల్లికి, జాతి అభివృద్ధికి చేసిన సేవ మరువలేనిదని, జాతి అభ్యున్నతి కోసం నిరంతరం చేసిన



సేవకు గుర్తింపు రావడం మరపురాని మరువలేని ఆనందంగా జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని వివరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అశోక్ రెడ్డి బిజెపి నాయకులు చెంది శీను ముదిరాజ్, పొల్కం విగ్నేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు అండగా

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (నినాదం న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు ఉన్నతమైన వైద్యం పొంది ఆరోగ్యవంతులుగా మారుటకుగాను ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతగానో దోహదపడుతుందని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ కి చెందిన నాగరాజు భార్య సుజాత గత కొన్నిరోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు కావలసిన ఆర్థిక స్థోమత లేకపోవటంతో నాగరాజు దంపతులు కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి సహాయం కోసం అర్థించారు. అందుకు కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. బుధవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంజూరి పత్రాలను నాగరాజు కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి



ఆదుకుంటానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బి -బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, గణేష్, నర్సింగ్ రావు, ప్రసన్న కుమార్, నరేష్, అమీర్ అలీ, స్వాతి, శ్రీలత ముదిరాజ్, ఫారీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు .

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు

**మల్కాజిగిరి, జూన్ 19(నినాదం న్యూస్):** మల్కాజిగిరి ఎమ్మెల్యే జన్మదినోత్సవం పురస్కరించుకొని బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం అందుబాటులో లేదని, బుధవారం కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, బొకేలు అందజేసి, శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజాక్షేత్రంలో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్, మహిళలు,



నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు పునరంకితమైన కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గ ప్రజలకు కావలసిన ప్రజాసేవ అందించుటకు పునరంగితమైనారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ మార్కండేయ నగర్ కు చెందిన నిరుపేద గృహిణి ఆకోజు శోభారాణి కిడ్నీ సంబంధిత వ్యాధితో భాధపడుతుండడంతో, ఆమె కుమారుడు ఆకోజు వెంకటేష్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు కూడ శ్రీశైలం గౌడ్ సత్వరమే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. బుధవారం షాపూర్ నగర్ లో రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓ జూరి పత్రాలను ఆకోజు శోభారాణి కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండి అత్యవసర పరిస్థితుల్లో సహాయ సహకారాలు అందించి ఆదుకుంటానని శ్రీశైలం గౌడ్ భరోసా ఇచ్చారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి, జూన్ 19(నినాదం న్యూస్):** రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని కేక్ కటింగ్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, బికే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, నయీమ్ ఖాన్, సయ్యద్ మబ్బు, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, మహేందర్ గౌడ్ సాయినాథ్ గౌడ్, సయ్యద్ మబ్బు, జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, ప్రభావతి, అర్వరాజు, సత్యమూర్తి బాబు, సత్యనారాయణ, కే చెన్నారెడ్డిడ, ఉదారి సత్యనారాయణ యాదవ్, బ్రహ్మయ్య, శ్రీరామ్, రోజా రమణి, బబితా, గాయత్రి రాణి, మైముదా బేగం, గఫూర్, వెంకు, మెహన్ రెడ్డి, కన్నా, ఇస్త్రారి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వై ప్రేమ్‌కుమార్



**మల్కాజిగిరి, జూన్ 19(నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలని లో 15 లక్షల వ్యయం తో నిర్వహిస్తున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, సీనియర్ నాయకులు సత్యమూర్తి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబ్బు,సత్యనారాయణ, రంగా విజయాకుమార్, బ్రమ్మయ్య, అచ్చిరెడ్డి, రాము, నర్సింగ్ రావు, శ్రీనివాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్, జూన్ 19 (నినాదం న్యూస్) :** జగద్గిరి గుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లో దాదాపు 29 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు బుధవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యుజిడి, సిసి రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, బిఆర్ఎస్ యువజన నాయకుడు కొలుకుల జైహింద్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వేణు యాదవ్, మాజీ టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, బొగ్గుల సురేష్, పాపులు. గౌడ్, అజాం, సిహెచ్ దాసు, విటల్ ముదిరాజ్, పాపిరెడ్డి. యాదగిరి, బ్రహ్మచారి. మనోజ్, స్థానిక నాయకులు జగన్ ముదిరాజ్, చందు, రాజ్ కుమార్. యాదగిరి, రమేష్, శ్యామ్, వరలక్ష్మి, , చిన్న, దేవేందర్, సునీత, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం హన్మంటారెడ్డి మాట్లాడుతు అలుపెరగని సేవకుడు నీత్యం ప్రజల మధ్యలో ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి వంటి చేత్తో నడిపే సామర్థ్యం గల నాయకత్వం కలిగిన వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు. భారతదేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన గొప్ప నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ రాహుల్ గాంధీ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని రేపు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, గణేష్, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బాలరాజ్, ఏ -బ్లాక్ ఎస్సి సెల్ కన్వినర్ సల్మాన్ రాజ్, నర్సింగ్ రావు, నరేందర్ రెడ్డి, వేణు గౌడ్, శ్రీనివాస్ చారీ , తులసి దాస్, ప్రసన్న కుమార్, నరేష్, అమీర్ అలీ, శ్రీలత ముదిరాజ్, ఫారీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు .

# పేదింటి ఆడపడుచు పెళ్లికి ప్రభుత్వ భరోసా కళ్యాణలక్ష్మి పథకం

## ఎమ్మెల్యే, బాలు నాయక్



**చింతపల్లి ,జూన్ 19 ( నినాదం న్యూస్)** పేదింటి ఆడపడుచుల పెళ్లికి ప్రభుత్వ భరోసాయే కళ్యాణ లక్ష్మి పథకమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 33మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు దేవర కొండ పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఆయన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తుందని అన్నారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద పేద ఇంటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలి పారు. సంక్షేమ పథకాలతో పాటు విద్యా, వైద్య, రంగాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్‌ను తాసిల్దార్ పి. విజయకుమార్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి.కొండూరు భవాని పవన్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపిపి. యాచారం యాదయ్య గౌడ్,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం,ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్,గోపిడీ కిష్టా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి, గుణమొని కొండల్, కంబాల పల్లి యాదగిరి,చెట్టుపల్లి రాములు, నగేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య , కంప్యూటర్ ఆపరేటర్ చెట్టుమళ్ళ ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు**



**మిర్యాలగూడ, జూన్ 18(నినాదం న్యూస్)** అంగన్వాడీ టీచర్లు. అయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఐసీడిఎస్కార్యాలయంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమతకు ఎఐటీయుసి అనుబంధ అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐటీయుసి నాయకులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిఓ నెంబర్ 10 ప్రకారం టీచర్లు? ఆయాల రిటైర్మెంట్ సమయంలో లక్ష రూపాయలు, 50,000లు లబ్ది ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రూ.10లక్షలు టీచర్లకు, రూ. లక్షలు ఆయాలకు ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ.18,000లు ఇవ్వాలని, 24 రోజుల సమ్మె వేతనం వెంటనే చెల్లించాలని కోరారు. టీచర్లు, ఆయాలను వెబ్ సైట్ లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపడం వల్ల తక్కువ వేతనమున్నందున ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప కుండా పోతున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.రాణి, ఎం.వనజ, ఆర్.సునీత, ఎం. సుజాతలు పాల్గొన్నారు.

### కేసముద్రంలో రాహుల్ గాంధీ

# జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు**



**కేసముద్రం జూన్ 19 (నినాదం న్యూస్):** కేసముద్రం పట్టణంలో భవి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఆయుబ్ ఖాన్, మాజి ఉపసర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ ఖాన్, బలు,ఎండీ రషీద్ ఖాన్,ఎండీ నవాజ్ అహ్మద్, బాదవత్ సుమన్, కమాల్, బానోత్ నరేష్, శ్రీను, ఎండీ అలీం,బోడ విక్కి, విజేందేర్, ముజ్జు,అరుణ్, సేవాల్,రాకేష్,యశ్వంత్,ప్రభు, ఎండి నూరోద్దీన్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్):** నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొ న్న మంత్రి కొండా సురేఖ. మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వారు మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహం ఇకపై కుటుంటానికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం, షాది ముబారక్ పథకం అని గొప్ప పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకం కొన్ని అర్హత ప్రమాణాలతో పెళ్లి సందర్భంగా వదు వుకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది.ఇట్టి నగదు ప్రోత్సా హకు వదువు తల్లి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది. తద్వారా వధువు వివాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పేద,ముస్లిం మైనారిటీ కుటుంబాల వదువుల ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 18 ఏళ్లు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు మాత్రమే కళ్యాణ లక్ష్మి పథకం షాది ముబారక్ పథకములకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది బాల్య వివాహాలను నిర్మూలించడా నికి, బాలికలలో అక్షరాస్యతను పెంపొందించడానికి సహాయపడు తుందన్నారు. ఈ పథకం వల్ల మహిళలు సాధికారత, ఆర్థిక స్వాతంత్యం పొందుతారాన్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు రూ 100116 ఆర్థిక సహాయం లబ్ది పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఎదుగుదల పట్ల శ్రద్ధ వహించాలి

## ఎంపిపి, భవానీ పవన్ కుమార్



**చింతపల్లి,జూన్ 19 (నినాదం న్యూస్)** అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారుల ఎదుగుదల పట్ల ఉపా ధ్యాయులు శ్రద్ధ వహించాలని ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాల యంలో పూర్వ ప్రాథమిక విద్యపై నాంపల్లి,, మర్రి గూడ, చింతపల్లి మండలాల అంగ న్వాడీ ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన 3రోజుల శిక్షణ తరగతులకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు గ్రామాలలో ఉన్న చిన్నారులను చేర్పించడంలో అంగన్వాడి ఉపాధ్యా యులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రతి చిన్నారి ఎదుగుదలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించా లని ఆమె కోరారు. శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ సంధర్భంగా మాస్టర్ ట్రైనర్లు, సిడిపిఓ లావణ్య కుమారి, కమలా భాయిలు పిల్లల అభివృద్ధి, నూతనంగా మారిన పాఠ్యాంశాలపై ప్రొజెక్టర్ ద్వారా సమగ్రంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు జ్ఞానేశ్వరీ, సుగుణ, అంజమ్మ, పద్మ,యశోద, విజయలక్ష్మి, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# గుగులోత్ చంటి నాయక్‌కు డాక్టరేట్ ప్రదానం...



**డోర్నకల్ జూన్ 19(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం నీలికుర్తి గ్రామపంచాయతీ శివారులోని భజన తండా గుగులోత్ హర్య్జ నాయక్ కాంతమ్మ లా కుమారుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం నుండి డాక్టరేట్ ను సాధించారు.చదువుతోపాటు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఓయూ ప్రెసిడెంట్ గా,గిరిజన కెరటం మాసపత్రికకు తన వంతు సేవలు అందించాడు.ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి (ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ )పర్యవేక్షణలో ఇంపాక్ట్ అఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ జీఎస్టీ ఆన్ ఇండియన్ ఎకానమీ ఇన్ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణస్టేట్ పరిశోధనకుగాను ఓయూ డాక్టరేట్ లభించింది.టీజీ సెట్ అండ్ యూజీసీ నెట్ జెఆర్ఎఫ్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ అర్థశాస్త్రం డాక్టరేట్ సాధించారు.

# పటాన్‌చెరులో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- హాజరైన మంత్రి కొండా సురేఖ
- రాహుల్ గాంధీ నాయకత్వంలోనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు నీలం మధు



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్)** రాహుల్ గాంధీ ప్రజల మనిషని, బి జె పి అరాచక పాలనను ఎండగడుతూ అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్ చెరు పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నీలం మధు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీ జన్మదినమైన జూన్ 19న పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జన్మించిన పిల్లలకు ఒక్కొక్కరికి రూ పదివేల ను ప్రకటించారు. బుధవారం జన్మించిన ఒక మగ బిడ్డకు మంత్రి సురేఖ చేతుల మీదుగా పదివేల రూపాయల చెక్కును అందజేశారు. రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం పట్ల నీలం మధును మంత్రి కొండా సురేఖ అభినందించారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ భారత దేశ ఉజ్వల భవిష్యత్తుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. దేశంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగి భారత్ ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భారత్ జోడో యాత్ర చేపట్టి ప్రజల అందరిని ఏకం చేసి వారి మనసులను గెలుచుకున్న ఘనత రాహుల్ కి దక్కుతుందన్నారు. మే 13 న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ దేనని అభిప్రాయపడ్డారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాము రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఏ లక్ష్యంగా మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, శ్రేణులతో కలిసి కాంగ్రెస్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా సైనికుల వలె కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, చంద్రారెడ్డి,సదర్ మల్లేష్, యూసుఫ్,గుండ్ల మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

**ఎంసీపీఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**



**కేసముద్రం జూన్ 19 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదేవిధంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఎంసీపీఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి కాలేజీ ని ఏర్పాటు చేయాలని ప్రజల ఆస్తుల రక్షణ నిమిత్తం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వీటి సాధన కొరకు దశలవారి పోరాటం చేపడతామని ఆయన తెలియజేశారు.ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. జాటోత్ బిచ్చా నాయక్ వేల్పుల వెంకన్న అనుమాల రమేష్ డి వెంకన్న వీరమ్మ తార రాజు తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో

# రాహుల్ జన్మదిన వేడుకలు



**కోదాడ,జూన్ 20 (నినాదం న్యూస్):**భారత్ జోడోయాత్ర న్యాయయాత్రల ద్వారా యావత్ దేశాన్ని ఏకతాటి పైకి తీసుకొచ్చి రాజ్యాంగాన్ని కాపాడడం కోసం పోరాడుతున్న వీరుడు రాహుల్‌గాంధీ, అని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు షేక్ రఫీ అన్నారు. బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లలకు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వికలాంగులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుకున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాంధీ అని అన్నారు.అటు బీజేపీకి ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, పార్లమెంట్ బయట ఆడుకున్న గొప్ప నేత రాహుల్ గాంధీ అన్నారు.విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాద యాత్ర చేయడం అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో ఆయన పాత్ర ఎనలేనిదనీ తెలిపారు. జోడో యాత్ర 2.0 మొదలు పెట్టి ఉత్తర భారతదేశం యూపి, రాజస్థాన్,హర్యానా,పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించినవ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి సార్..



**కేసముద్రం జూన్ 19 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం భూక్యారం తండా గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలు పాల్గొన్న లబ్ధిదారులు మాట్లాడుతూ 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 36 మందికి 100 గజాల చొప్పున కేసముద్రం విలేజ్ రెవెన్యూ, మహమూద్ పట్నం రెవిన్యూ ఉమ్మడి సర్వే నెంబర్ 399 లో ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. వీటిలో కొంతమంది గృహాలు నిర్మించుకోగా మిగతా కొంతమంది ఆర్థిక పరిస్థితుల వలన నిర్మించుకోలేకపోయారు. దాన్ని సాకుగా చూపించి టిఆర్ఎస్ నాయకులు వాటిని రద్దుపరిచి వారి కార్యకర్తలకు 75 గజాల చొప్పున 48 మందికి మళ్లీ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ విషయంపై గత లబ్ధిదారులు అనేక మార్లు ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. గత మూడు నెలల నుండి స్థానిక తహసీల్దార్ కి వినతిపత్రం ఇస్తూ టిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలలో నిరుపేదలకు బదులుగా భూములు ఉన్నవారికి , కొంతమంది ధనవంతులకు కూడా ఇవ్వడం జరిగింది వాటిపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిజమైన భూమిలేని పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కానీ స్థానిక రెవెన్యూ అధికారులు అలా చేయకుండా వారికే మద్దతుగా నిలబడ్డ వైనాన్ని వ్యతిరేకిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది. వెంటనే ఇండ్ల పట్టాలపై పూర్తిస్థాయి విచారణ చేసి పార్టీలకు అతీతంగా నిజమైన భూమి లేని నిరుపేదలకు ఇవ్వాలని కోరుచున్నాం .ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల యాకుబ్, జాటోత్ రమేష్, నునవాత్ నరేష్ , సురేష్ బోడ ప్రకాష్ స్వరూప నాగేల్లి పాపమ్మ పెరుమాండ్ల జానకిరామ్ రామకోటి నునావత్ రామ్ సింగ్ జాటోత్ రా%శీ%ధన్ వాంతోతి రమేష్ సువ్వలి మొదలగువారు పాల్గొన్నారు

# కేసముద్రంలో నూతన సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలన

## టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి



**కేసముద్రం, జూన్ 19, (నినాదం న్యూస్):** కేసముద్రంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి బుధవారం కేసముద్రంలో స్థలాన్ని పరిశీలించారు. చేశారు.పరిశీలనలో భాగంగా కేసముద్రం విద్యుత్ సరఫరా గురించి విద్యుత్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు విద్యుత్ సిబ్బంది అందరిని లైన్ మెయింటెనెన్స్, ట్రాన్స్ ఫార్మర్ మెయింటినెన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.వర్షాల సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడగా విద్యుత్ పునరుద్ధరణ తొందరగా చేసినందుకు ఆయన విద్యుత్ సిబ్బందిని అభినందిం చారు. అదేవిధంగా ఓవర్ లోడ్ ట్రాన్స్ ఫార్మర్ లు ఉండకుండా చూడాలని, రెవెన్యూ కలెక్షన్ 100 శాతం చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి విద్యుత్ అధికారులు, సిబ్బందికి సూచిం చారు.ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రాజెక్ట్స్ రాజు చౌహాన్, ఎస్ఈ జె. నరేష్, డీఈ పి.విజయ్, డీఈటీ అనిల్, ఏడీఈ శ్రీనివా సులు,ఏఈ రాజు, ఏఈ శశిధర్, సబ్ ఇంజనీర్ కరుణాకర్ తో పాటు పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగుతో లాభాల పంట



**మల్హర్ రావు, జూన్ 19 (నినాదం న్యూస్):**మండలంలోని నాచారం, అన్సన్‌పల్లి గ్రామాలలో మహాదేవ్ పూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస రాజు క్షేత్ర స్థాయిలో ప్రత్తి చేనులను బుధవారం పరిశీలించారు.ఏడిఏ మాట్లాడుతూ విత్తనం మొలక వచ్చే వర్షపాతం నమోదు అయినందున, త్వరగా ప్రత్తి విత్తనాలు విత్తుకావాలని సూచించారు, ప్రత్తిని అధిక సాంద్రత పద్దతిలో విత్తుకోడం వలన మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి ముంజ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మనీషా, రైతులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యే కాన్సెప్ట్ 8096107107 టోల్ ఫ్రీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్):** డయల్ యువర్ ఎమ్మెల్యే మెయిన్ ఎజెండా స్థానిక సమస్యలు, విద్యుత్, రోడ్డు సమస్యలు, నీటిసరఫరా, తాగు నీటిఇబ్బందులు, వీధిదీపాలు, కొత్త, పాత స్తంభాలు సర్దుబాట్లు, గ్రామంలో వృద్ధులు పెన్షన్ కోరకు దరఖాస్తులు, మీగ్రామంలో అభివృద్ధి పనులు, గ్రామ సమస్యలు, స్థానిక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వల్ల పనులు పని జరగడం లేదంటే డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించగలరు..

# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ క్యాంపు కార్యాలయం ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతినగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ క్యాంపు కార్యాలయంను బుధవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పట్టణ ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవ డానికి వినత పత్రం ఇవ్వడానికి ఈ కార్యాలయం ఉపయోగపడు తుందన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ , ఎల్ వో సి ల గురించి హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడి నుండే వారికి సేవలు అందించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రేషన్ కార్డుల గురించి కానీ కొత్త పెన్షన్లు కానీ ఇందిరమ్మ ఇల్లు, తమ వాడలో నీటి సమస్య, రోడ్డు సమస్య, సానిటరీ సమస్య ఎలాంటి సమస్య ఉన్న ఇక్కడి నుండి పరిష్కరించుకోవడానికి ఎంతగానో పని చేస్తుందన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చాలా వరకు పూర్తి చేసామని, పార్లమెంట్ ఎన్నికల వలన మరికొన్ని హామీలు అమలు చేయడానికి కొంచెం సమయం పడుతుంది అన్నారు. ఇకపై పూర్తిస్థాయిలో ప్రజా పాలనపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు.



## నూలి పురుగుల నివారణ దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అవగాహన ర్యాలీని జిల్లా టీకాల అధికారి డా. అశోక్, నిజామాబాద్ డివిజన్ ఉప వైద్యాధికారి డా. అంజనా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ర్యాలీని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి గాంధీ చౌకు మీదుగా మోడరన్ పబ్లిక్ స్కూల్, హరిచరణ్ మార్వాడి స్కూల్ విద్యార్థులతో నిర్వహించారు. డా. అశోక్ మాట్లాడుతూ జూన్ 20 వ తేదీన జిల్లా వ్యాప్తంగా నులిపురుగులు నివారణ కోసం 1 -19 సంవత్సరాల పిల్లలందరికీ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అల్బెన్డజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది అని చెప్పారు. ఇందులో అందరు భాగస్వామ్యులు అయ్యి తమ పిల్లలందరికీ మాత్రలు వేయించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొని ర్యాలీ ని విజయవంతం చేసారు.

## అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న సుల్తాన్పూర్ ప్రజలు



**సుల్తానాబాద్, జూన్ 19 (నినాదం న్యూస్):** అక్రమ మట్టి తరలిస్తున్న లారీ లను పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల సుల్తాన్ పూర్ ప్రజలు అడ్డుకున్నారు. బుధవారం ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో వెదురుగట్ట గ్రామం చొప్పదండి మండలం కరీంనగర్ జిల్లా పేరు మీ ద మట్టి పర్మిష న్ ఉంది అని చెప్పి ఇష్టానుసా రంగా మట్టిని తరలిస్తున్నారని పేర్కొన్నారు. అ ధికలోడు లారీలతో మట్టిని తరలిస్తూ సుల్తాన్ పూర్ డి 86 కెనాల్ ఎస్సారెస్పీ కెనాల్ రోడ్డు, కొ త్తగా వేసిన ఆర్ అండ్ బి రోడ్లు ధ్వంసం చేస్తు న్నారని ప్రజలు ఆ గ్రహం వ్యక్తం చేశారు. అక్రమ మట్టి రవాణా ను అదుపు చేయాలని సుల్తాన్ పూర్ లో గ్రామస్తులు అడ్డుకొని కలెక్టర్ కి, ఎస్సా రెస్పీ అధికారులకు,తాహసిల్దార్,జూలపల్లి ఎ స్ఐకు పిర్యాదు చేశారు.ఎంపీపీ కొన్ని రోజుల కిందటే కలెక్టర్ కి అధికారులు స్పందించక పోవ డంతో గ్రామస్తులు కలిసి అడ్డుకున్నామని అన్నా రు. సంఘటన స్థలానికి ఎస్సారెస్పీ అధికారు లు,ఏఈ శ్రీనివాస్,అలీ చేరుకొని ప్రజలకు నచ్చ జెప్పి జూలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ స్రవంతి మోహన్ రా వుతో పాటు,మాజీ సర్పంచ్ సుధాకర్ రావు, నం దరావు,మల్లేషం, బాపయ్య,మహేష్,రాజు,సం పత్ రావు,నర్సింగ రావు,రమేష్ పలువురు గ్రా మస్తులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ ఏ హెూదాలో సమీక్షలు జరుపుతారు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** షబ్బీర్ అలీ ఏ హెూదాలో కలెక్టర్, అధికారులతో సమీక్షా నిర్వహించారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. బుధవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధన్ పాల్ మాట్లాడుతూ షబ్బీర్ ఆలీ జిల్లా మంత్రి అనుకుంటున్నా వా, అధికారం ఉందనే అహంకారామా సొంత జిల్లా కామారెడ్డిలో చెల్లని రూపాయ ఇక్కడ చెల్లుతుందని టికెట్ ఇస్తే నా ఇందూర్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టింది సరిపోలేదా మల్లి ఇక్కడికి ఏ మొఖం పెట్టుకొని వస్తున్నావ్ అని ఎద్దేవా చేశారు. షబ్బీర్ అలీకి ఇందూర్ అర్బన్ ప్రజల పైన నిజమైన ప్రేమఉంటే అర్బన్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, పేదోనికి ఉండటానికి ఇల్లు కూడా లేదు కట్టిన డబుల్ బెడ్‌రూమ్స్ వృధాగా పడి ఉన్నాయని, కొత్త రేషన్ కార్డులు లేవని, పెన్షన్‌లేవని, రోడ్స్, డ్రైనేజ్ సరిగా లేవని, ఇచ్చిన గ్యారంటీలు దరఖాస్తులకే పరిమితం అయ్యాయని దమ్ముంటే వందరోజుల్లో అమలు చేస్తానన్న ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. కొద్ది రోజుల క్రితమే అర్బన్ సమస్యల పైన సచివాలయంలో సంబంధిత మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, వాటికి ఎటువంటి చర్యలులేవని కాంగ్రెస్ వాళ్ళు అడ్డగోలు కమీషన్లు వసూలు చేయడానికి, భూ కబ్జాలు చేయడానికి, అధికారులను భయభ్రాంతులకు చేయడా నికి సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపిం చారు. ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే తాను ఉండగా ఓడిపోయినోనికి గులాం చేస్తా అంటే ఊరుకోనని జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగానికి అందరికి మీడియా ముఖంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జూన్ చివరినాటికి పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్)** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నెల చివరి నాటికి పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 345 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కమిటీ ల ద్వారా పనులు చేయించడం జరుగుతుందనీ జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనుల పై మండలాల వారీగా పూర్తి అయిన పనులు, ఇంకా పూర్తికాకుండా పనులు కొనసాగుతున్న వాటి వివరాలు, ఆలస్యానికి గల కారణాలను ఏ. ఈ లను ప్రశ్నించారు. జూన్ మాసం చివరికల్లా అన్ని పాటశాల పనులు పూర్తి కావాలని, ఇంకా పనులు ప్రారంభం కాకుండా ఒక్క పాటశాల మిగిలి ఉండకూడదని ఆదేశించారు. కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిఈలు తరచుగా పాటశాలలు సందర్శించి పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతలో రాజీ పడేది లేదని ఆదేశిం చారు. డిఈఓ గోవిందరాజులు, సిపిఓ చంద్రశేఖర రాజు, టి.ఎస్. ఈ. డబ్ల్యూ. ఐడిసి. ఉప కార్య నిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డి.ఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పునర్నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని డీఈఓకు వినతి

### పదో వార్డు కౌన్సిలర్ అనమాల అరుణ బాబురావు..





**సుల్తానాబాద్, జూన్ 19 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా ప రిషత్ బాలుర పాఠశాల తరగతి గదుల పునర్ని ర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని సుల్తా నాబాద్ 10వ వార్డు కౌన్సిలర్ అనుమల అరుణ బాబురావు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి లతకు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ మేరకు పాఠశాల భవనం శిథిల వ్యవస్థకు చేరడం వలన పాఠశాల తరగతి గదులు కూల్చివేయబడి 8 మాసాలు గడుస్తున్న నేటికీ నిర్మాణ పనులు చే పట్టలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. పాఠశా లలు పున ప్రారంభం కావడంతో విద్యార్థులు విద్యాని అభ్యసించడం ఇబ్బందిగా మారిందని ఉ న్న రెండు రేకుల రూములు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అరుణ బాపు రావు తెలిపారు.తరగతి గదుల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి విద్యార్థులు ఇబ్బందులు తొలగించవలసిందిగా డీఈవో మాధవి లత ను అరుణ బాబురావు కోరారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో రాహుల్ గాంధి పుట్టినరోజు వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ఎస్సి సెల్,బిసి సెల్, మైనార్టీ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యు ఐ, సేవాదళ్, ఐఎన్టియూసి అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర, ఆయన గణనీయమైన సేవలు భావితరాలకు చాలా ఎంతో ఉపయోగపడతా యని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడం కోసం ఆయన కూడా చేసిన కృషి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్) వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని రాహుల్ గాంధీ కి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలు అందరూ బాగుంటేనే దేశం బాగుంటుంది అని అందర్నీ ఒక తాటికి తెచ్చి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న వీరుడు దేశ సంపద పేద ప్రజలకు పంచాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఇందిరమ్మ మనవడు రాహుల్ గాంధీ రాబోయే కాలానికి కాబోయే ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం తన ప్రాణాలు కూడా లెక్కచేయకుండా కృషి చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు కొన్ని అనివార్య కారణాలవల్ల బిజెపి ప్రభుత్వం మోడీ కూటమితో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది రాబోయే రోజుల్లో భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తాడు అలాంటి నాయకుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పీసీసీ సభ్యులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు బూత్ కమిటీ ఏజెంట్లు ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బోర్డ్‌ను వెంటనే రద్దు చేయాలి

- అన్యాయమైన విద్యార్థులకు న్యాయం చేయాలి
- మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నీట్ విద్యార్థులతో నగరంలో భారీ ర్యాలీ




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** ఉమ్మడి ఐక్య విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ అధ్వర్యంలో బుధవారం నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నీట్ విద్యార్థుల తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధీనం లో నడుస్తున్న ఎన్ టీ ఎ బోర్డ్ ను వెంటనే రద్దు చేసి సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించి 24 లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ, కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పెదవి విప్పి సమస్యను పరిష్కరించాలని అన్నారు. అదే విధంగా కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించి రీ - పరీక్షా నూ నిర్వహించాలని కోరారు. తప్పు చేసిన కోచింగ్ సెంటర్ల పై శాశ్వతంగా నిషేధించి పేపర్ లీకేజీ లకు పాల్పడిన వారిని చట్ట పరంగా శిక్షించాలని అన్నారు. బాధిత నీట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే బీజేపీ పాలిత ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి ముట్టడికి వెనకడం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు నరేందర్ ,పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి డాక్టర్ కార్క గణేశ్, పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్ ,జన్నారపు రాజేశ్వర్, ఏ ఐ పి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, నాయకులు దీపిక, కుషాల్, గణేష్, సాయి , సందీప్, చోటు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉన్నా మాట అంటే ఉలికి పాటేందుకు?

### జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి




**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్ ):** జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన మున్సిపల్ సమీక్షా సమావేశంలో నగర అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించిన విషయంలో నగర మేయర్ సునీల్ రావుకు ఊపిరి ఆడటం లేదని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు.నేడు వారు నగరంలోని డిసిసి కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,12 ఏసీ లతో బ్రహ్మాండమైన భవనం కట్టుకున్న మేయర్ సునీల్ రావు తన అవినీతి బయటపడుతుందని మంత్రి పున్నం ప్రభాకర్ కి ఆరోపణలు చేస్తున్నారు.బండి సంజయ్ కుమార్ వారి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ నిధులు మినహా ఒక్క రూపాయి అదనంగా తీసుకురాలేదు. మేయర్ సునీల్ రావుకు చిత్తశుద్ధి లేదు కేవలం పదవి కోసం పైసల కోసం ఎంతటి దౌర్జన్యానికైనా పాల్పడే వ్యక్తి. రాబోయే కాలంలో మీ అవినీతి బండారాన్ని ప్రజల ముందు పెట్టి మిమ్మల్ని జైలుకు పంపడం ఖాయం.నిన్ను ప్రజలు తన్ని తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలి.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, కాంగ్రెస్ నాయకులు రాముడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, సిరికొండ శివప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన లేని ప్రథమ పౌరుడా అబద్ధపు మాటలు మానుకో

### పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ హెచ్చరిక



**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కు ఏం సంబంధం అని మాట్లాడడం. మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము.పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ,జిల్లాకు మంత్రి కాదండి పొన్నం ప్రభాకర్ గారు తెలంగాణ రాష్ట్రానికి పొన్నం ప్రభాకర్ మంత్రి గా ప్రమాణస్వీకారం చేసినారు రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా రాష్ట్రంలో ఎక్కడైనా ఏ విధమైన సమీక్షా సమావేశాలు తీసుకునే అర్హత ఉన్నది మీకు తెలియకపోతే తెలుసుకోండి ముఖ్యంగా ఇక్కడ పుట్టి పెరిగిన పొన్నం ప్రభాకర్ అన్న కరీంనగర్ పార్లమెంట్ నుంచి పార్లమెంట్ సభ్యుడిగా గతంలో ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన కూడా ప్రజాసేవపై ప్రజలకు అందుబాటులో ఉండాలని ఒక ఆలోచనతో కరీంనగర్ జిల్లా పౌరుడిగా వారు నగర పాలక సంస్థలలో జరుగుతున్నటువంటిఅవినీతి అక్రమాలపై మీ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫిర్యాదుల మేరకే గతంలో మీ కార్పొరేటర్లు మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విజిలెన్స్ కు ఫిర్యాదు చేసింది మీ బిఆర్ఎస్ నాయకులు కాదా అనేక ఆరోపణలు వచ్చినాయి వాటిపై కూడా ఫిర్యాదులు మీ పార్టీ నాయకులే చేసినారు నిన్నటి స సమీక్ష సమావేశంలో మంత్రి అధికారులతో మాట్లాడింది ఏమిటో ముందు కరెక్ట్‌గా తెలుసుకోండి. ఇక్కడ జరుగుతున్న టువంటి అవినీతి అక్రమాలు జరగదు ప్రజలకు సేవ చేయాలే ప్రజలకు అభివృద్ధి చేయాలి అనే విధంగా సమీక్షా సమావేశం జరిగింది. మీకు తెలుసో తెలువదు కరీంనగర్కు స్మార్ట్ సిటీ రావడానికి ముఖ్య కారణం ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెస్సార్ అప్పుడు మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా ఉన్న పొన్నం ప్రభాకర్ గారుకరీంనగర్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టము ఆనాడు జరిగిన అభివృద్ధిని చూసి మీ హయాంలో స్మార్ట్ సిటీ రావడం జరిగింది.

ఇది వాస్తవం ఆనాడు గనుక అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏ కరీంనగర్లో లేకపోతే స్మార్ట్ సిటీ అనేది అర్హత రాకపో మరి అభివృద్ధి ఆనాటి నుంచి ఈనాడు వరకు పొన్నం ప్రభాకర్ గారు చేసిన అభివృద్ధి కనులకు కట్టినట్టు కరీంనగర్లో కనిపిస్తుంది మాతా శిశు హాస్పిటల్ నర్సింగ్ కాలేజ్ పాస్పోర్ట్ ఆఫీస్ ఎఫ్ఎం రేడియో జిఎన్ఎమ్ బస్సులు తిరుపతి రైలు ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేసిన పున్నం ప్రభాకర్ అన్నపై అవాక్కు చివాకులు కాదు మేయర్ సునీల్ రావు గతం మర్చిపోయి మాట్లాడుతుండ్రు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆనాడు పొన్నం ప్రభాకర్ అన్న ఎంపీగా ఉన్నప్పుడు మీ పాత్ర మీరు చేసిన విధానం ఏంటిదో కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు అవన్నీ మర్చిపోయి మీరు మాట్లాడుతుండ్రు ఇది సరియైన పద్ధతి కాదని హెచ్చరిస్తున్నా,పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ఎస్ఏ మోసిన్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజహుస్సేన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హైమత్ సోయల్ అర్షద్ అలీ అజీజ్ హరీష్ సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన సోనియా గాంధీ కుటుంబం

- దేశం మొత్తం రాహుల్ గాంధీ వైపు చూస్తుంది.
- రాహుల్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి.
- రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన వొడితల ప్రణవ్.





**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం లో బుధవారం ప్రతి మండల కేంద్రంలో ఏఐసీసీ ఉపాధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఒక పండుగ వలె నిర్వహించారు. హుజురాబాద్‌లో ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి 53కేజీల భారీకేకును ప్రణవ్ కట్ చేసి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో బాలింతలకు రోగులకు పండ్లు బ్రెడ్ కేకు ను పంపిణీ చేశారు. ప్రణవ్ బాబు మాట్లాడుతూ దేశానికి సేవ చేయడం ఒక లెక్కైతే దేశం కోసం ప్రాణాలను అర్పించడం అది సోనియాగాంధీ కుటుంబానికి సాధ్యమైందన్నారు. ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన మాజీ ప్రధానులు ఇందిర గాంధీ రాజీవ్ గాంధీ లు ఇప్పటికీ చరిత్రలో నిలిచి పోయారని ఆయన అన్నారు. వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీ తన జోడోయాత్రతో భారత దేశంలోని ప్రతిరాష్ట్రాన్ని మేలు కొలుపుతూ యువతకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చూస్తామని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ సొల్లు బాబు యేముల పుష్పలత సోషల్ మీడియా కన్వీనర్ మిడిదొడ్డి రాజు తో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగులకు ప్రత్యేక వైద్యశిబిరం

**వైద్య శిబిరానికి ఉద్యోగుల నుండి విశేష స్పందన**



**జమ్మికుంట, జూన్20 (నినాదం న్యూస్):** జమ్మికుంట రైల్వే స్టేషన్ లో డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.హరిబాబు ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. క్యాంపునకు హాజరైన వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు దయాబెటిస్, గుండె పరీక్షలు ఈసీజీ, ఇలాంటి పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధించిన మందులు పంపిణీ చేశారు. డివిజనల్ మెడికల్ ఆఫీసర్ హరిబాబుతో పాటు ఫార్మసిస్ట్ సిహెచ్ తిరుపతి, నర్సింగ్ స్టాఫ్ గాయత్రి ,రేణుక ల్యాబ్ సూపరింటెండెంట్ గోపీనాథ్, రాజు ప్రసాద్,జీ రుపావతితో కూడిన వైద్య బృంద సభ్యులు ఉద్యోగులకు మెడిసిన్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎండి ఖాదర్ ఖాన్, వెంకటస్వామి, మొయినుద్దీన్, ఎస్ రాజయ్య, బి సమ్మయ్య, డి సారంగపాణి, మొగిలి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్లు తీసివేసిన వ్యక్తిపై చర్య తీసుకుకోవాలి

**గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షులు సిరిసేటి ఓదెల గౌడ్.**



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో సొప్పరి తిరుపతి అనే వ్యక్తి తన భూమిలో ఉన్న 80 తాటి చెట్లు కల్లు తీసేవి అర్ధరాత్రి ఎవరు లేని టైం లో కొందరు వ్యక్తులతో కలిసి వచ్చి అనుమతి లేకుండా తీసి వేసి గీతా కార్మికుల పొట్టమీద కొట్టారని విలాసాగర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సిరిసేటి ఓదెల గౌడ్ అన్నారు. బుధవారం విలాసాగర్ గ్రామంలో తాటి చెట్లు తీసివేసిన తాటివనం సందర్శించి చలించి పోయిన ఓదెల గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తాటిచెట్లనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న గీతా కార్మికులు బోరున విలపించారు. చెట్లు తీసివేసిన సొప్పరి తిరుపతి పై ఆబ్కారీ శాఖ అధికారులు చట్టపరమైన చర్య తీసుకోవాలని గీతా కార్మికులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా ఆబ్కారీ శాఖ జమ్మికుంట సి.ఐ మాధవిలత తో ఓదెలు గౌడ్ మాట్లాడారు. సి.ఐ స్పందిస్తు తప్పకుండా తిరుపతి పై శాఖ పరమైన కటిన చర్యలు తీసుకుంటామని గౌడ సంఘము నాయకులకు గీతా కార్మికులకు హామీ ఇచ్చారు. రాష్ట వ్యాప్తంగా గీతా కార్మికుల పరిస్థి చాలా దారుణంగా ఉందని గీతా కార్మికులను పట్టించుకొనే నాధుడే లేదని ఎలక్షన్ ముందు ఎన్నెన్నో హామీలు ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ఓట్లు వేసిన తరువాత మర్చి పోయారని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతి నిధులు పట్టించుకోని గీతా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని గీతా కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు సిరిసెటి ఓదెలు గౌడ్ ఉపాధ్యక్షులు ముంజాల చెంద్రయ్య గౌడ్ నాయకులు అరెల్లి రవిగౌడ్ అరెల్లి అశోక్ గౌడ్ ముంజాల సదయ్యగౌడ్ ముంజాల శ్రీనివాస్ గౌడ్ గోపగోని రాజయ్య గౌడ్ ముంజాల రవిగౌడ్ గీతా కార్మికులు పాల్గొన్నారు.

## యోగా చేయండి ప్రశాంతంగా జీవించండి





- యోగతో మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుంది.
- యోగా గురూజీ మచ్చగిరి నరహరి

**జమ్మికుంట, జూన్ 19(నినాదం న్యూస్)** ప్రతిరోజు యోగ చేయడం వల్ల మనసుకు ప్రశాంతత కలుగుతుందని, అదేవిధంగా ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని యోగా గురూజీ మచ్చగిరి నరహరి అన్నారు. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ప్రతిరోజు ఎలాంటి రుసుము లేకుండా ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిత్య యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు సుమారు పురుషులు 30, మహిళలు 25 వరకు ప్రతిరోజు యోగా మక్కువతో హాజరవుతున్నారని వారు అన్నారు. యోగా చేయాలని ఆలోచన ఉన్నవారు ఎవరైనా ఉంటే నేరుగా మేము నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ మచ్చగిరి నరహరి, యోగసాధకులు బచ్చు వీర లింగం, ఓల్లాల బాబి శెట్టి, అయిత యుగంధర్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్ గారు పబ్బతి రాజగోపాల్, యాంసాని సురేందర్, ఆకారపు రమేష్, ముంజాల స్వామి, రాయికంటి రవీందర్, గర్రెపల్లి రమేష్, ముస్త్యాల జగదీశ్వర్, మోహనచారి, మల్లేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జగిత్యాలలో రాహుల్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల,జూన్19(నినాదం న్యూస్):** కాంగ్రెసు అగ్రనేత, మాజీ ఏఐసిసి అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల లో ఘనంగా జరిగాయి. మహిళా కాంగ్రెసు జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు కొత్త మోహన్ ల ఆధ్వర్యంలో కాంగ్రెసు పార్టీ నాయకులు బుధవారం ఇందిరా భవన్ లో రాహుల్ గాంధీ పేరిట కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి, బండ శంకర్, చందా రాధ కిషన్,అడువాల లక్ష్మణ్ , నక్క జీవన్, ముస్కు దామోదర్ రెడ్డి,గుంటి జగదీశ్వర్, బొల్లి శేఖర్, చిట్ల అంజన్న, మహంకాళి రాజన్న, జంగిలి చంద్రమౌళి, ఎలిగేటి నర్సయ్య, ముద్దమల్ల ప్రభాకర్, యెన్నం మధుకర్ రెడ్డి,మున్నా, ప్రకాష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు సంబంధం లేని మంత్రి పొన్నం ప్రభాకర్

**నగరపాలక సంస్థ సమీక్షా సమావేశం నిర్వహించడం విడ్డూరం: మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్):** ఎక్స్ అఫియో మెంబర్లైన స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్ కు సమాచారం లేకుండ రివ్యూ మీటింగ్ పెట్టడం ఎంత వరకు సమంజసం. అని మేయర్ సునీల్‌రావు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష చేయడంపై అధికారులకైనాఆలోచన ఉండాలి అనిఅన్నారు. కుటుంబంతో సహాఓటు హక్కును హుస్నాబాద్‌కు మార్చుకున్న వ్యక్తి పొన్నం ప్రభాకర్ అనికరీంనగర్ నగర ప్రజలు మూడు సార్లు విస్మరిస్తే హుస్నాబాద్‌కు వెళ్ళాడు. కరీంనగర్ జిల్లాకు సంబంధం లేని వ్యక్తి ఇక్కడ రివ్యూ మీటింగ్ లు పెట్టాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కాదని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష చేయడం దేనికి సంకేతం అని అన్నారు ఎంపిగా పనిచేసిన కాలంలో కరీంనగర్ నగరపాలక సంస్థకు ఏం నిధులు తెచ్చాడోచెప్పాలి అని ఇక్కడ డిపాజిట్ కోల్పోయిన పొన్నం కరీంనగర్ ప్రజలపై కక్ష కసి పెంచుకున్నారు. మిమ్మల్ని కరీంనగర్ ప్రజలు దూరం పెడితే హుస్నాబాద్ ప్రజలు ఆదరించారు అక్కడి ప్రజల గురించి, ఆ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచించు అని నగరపాలక సంస్థ కు కేంద్రం రాష్ట్రం నుండి చాలా అవార్డులు వచ్చాయి అవే అభివృద్ధికి నిదర్శనం. నగరపాలక సంస్థ 4 కోట్ల నగదు బహుమతి రావడం అధి మా పాలకవర్గం ఘనత గొప్ప విజయంమీకు దమ్ముంటే వచ్చే బడ్జెట్ లో నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం 200 కోట్లు నిధులు పెట్టించుడని చూద్దాం ఎంపీగా బండి సంజయ్ మున్సిపల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారుకేంద్ర మంత్రి హోదాలో నగరపాలక సంస్థ అభివృద్ధి కి ఇంకా నిధులు తేవాలని మల్లి బండి సంజయ్‌ని కోరుతున్నామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్స్ ఐలందర్ యాదవ్, కోలా మాలతీ,జయశ్రీ, ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపై విచారణ జరుపుతామంటే అంత ఉలికిపాటు ఎందుకు?

- రాష్ట మంత్రులకు పరిధులు నిర్ణయించడానికి మీరెవరు
- మంత్రి పొన్నం ప్రభాకర్ పై మేయర్ సునీల్ రావు ఆరోపణలను ఖండించిన
- సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్ ):** బల్దియాలో గత అయిదు సంవత్సరాలుగా జరుగుతున్న అవినీతి పై ఎన్నో సార్లు నగర కాంగ్రెస్ పక్షాన ప్రశ్నించడం జరిగిందని సాక్షాధారాలతో నిరూపించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ అవినీతి పై విచారణకు ఆదేశిస్తే మేయర్ సునీల్ రావు పరిస్థితి దొంగ దొంగా అంటే భుజాలు తరుముకున్నట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రులకు పరిధులు నిర్ణయించే స్థాయి మేయర్ సునీల్ రావుకు లేదని నరేందర్ రెడ్డి అన్నారు. బాధ్యతగల పదవిలో ఉన్న సునీల్ రావు మంత్రి విచారణకు ఆదేశించిన వాటికి సహకరరించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. అప్పటి ఎంపి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభివృద్ధికి సహకరిస్తలేదని ఎన్నోసార్లు ఆరోపణలు చేసిన సునీల్ రావు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి కాగానే అభివృద్ధిలో బండి సంజయ్ కుమార్ పాత్ర ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఏఎండకు ఆ గొడుగు పట్టడం సునీల్ రావు నైజం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజోద్దిన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,సయ్యద్ ఖమ్రొద్దిన్,కొట్టే ప్రభాకర్,అస్తపురం రమేష్,బషీర్,మహమ్మద్ భారీ,ఇమ్రాన్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించట్లేదని ఏడీఈపై ఫిర్యాదు

**వెల్గటూర్,జూన్19(నినాదం న్యూస్):** వెల్గటూర్, రాజారామ్ పల్లి విద్యుత్ సెక్షన్ ల పరిధిలో మహాలక్ష్మి కన్ స్ట్రక్షన్ ద్వారా అగ్రిమెంట్ కుదుర్చుకొని పలు పనులు పూర్తయిన తర్వాత కూడా వాటికి సంబంధించి రావలసిన బిల్లులను చెల్లించట్లేదని ధర్మపురి ఏడిఈ సిందూర్ శర్మ పై గుత్తేదారు సాన రఘు జగిత్యాల ఎస్ ఈ కి ఫిర్యాదు చేశారు. అగ్రిమెంట్ ద్వారా పోల్స్ షిఫ్టింగ్,నూతన పోల్స్,ఎర్తింగ్ తదితర పనులు పూర్తిచేసిన రావలసిన బిల్లులు చెల్లించట్లేదని దీని విషయమై ఎస్ ఈ కి ఫిర్యాదు చేశానని ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. సుమారు రెండు లక్షల 50 వేలు రూపాయల విలువ గల బిల్లులు రావాల్సి ఉందని, వెంటనే చెల్లించాలని ధర్మపురి ఎస్ ఈ కార్యాలయానికి వెళ్లి అధికారిని అడిగితే మమ్మల్ని దుర్భాషలాడుతూ, కార్యాయం నుంచి వెళ్లిపొమ్మని హుకుం జారీ చేశారు. మీ దిక్కున్న చోట చెప్పుకోమని బాహాటంగానే బెదిరిస్తున్నారని బాధితుడు పేర్కొన్నారు. కమిషన్ ఎక్కువ వస్తుందని వేరే కాంట్రాక్టర్ తో కుమ్మకై మెగా ఇండస్ట్రీలో అగ్రిమెంట్ లేకుండా పలు పనులు చేపిస్తూ ఎన్పీడీసీఎల్ సంస్థకు నష్టం చేకూరుస్తున్నారని ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని,తమకు రావలసిన బిల్లులు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. సంస్థకు నష్టం చేకూరుస్తున్న ధర్మపురి ఏ డీ ఈ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళకు పురుడుపోసిన ఆర్టీసీ సిబ్బంది

**అభినందించిన యాజమాన్యం**

- బస్ స్టేషన్లో జన్మించిన చిన్నారికి జీవత కాలపు ఉచిత బస్‌పాస్ ప్రకటించిన సంస్థ
- సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్



**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,కరీంనగర్ బస్ స్టేషన్లో మహిళ ప్రసవం– పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బంది అభినందించిన సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.సి. సజ్జనర్ డా బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ఆవరణలో ఆదివారం సాయంత్రం ఒడిషా రాష్ట్రానికి చెందిన నిండుగర్భిణి కుమారి తన భర్త జూలతో కలిసి కుంట భద్రాచలం వెళ్ళుటకు కరీంనగర్ బస్ స్టేషన్ చేరుకు న్నారు. ఆ సమయంలో కుమారికి పురిటి నొప్పులు వచ్చాయి. కాసేపటికి ఎక్కువ కావటంతో ఆమె భర్త అక్కడే వున్న ఆర్టీసీ సిబ్బంది సహాయం కోరారు. వారు వెంటనే 108 సిబ్బం దికి ఫోన్ చేశారు. ఇంతలో అక్కడే వున్న ఆర్టీసీ మహిళా సిబ్బం ది ప్లాట్ఫాం ఎదురుగా వున్న చెట్టు క్రిందకు కుమారిని తీసుకు వెళ్ళి చుట్టూ చీరలు అడ్డుగా పెట్టి డెలివరీ చేశారు. అదే సమ యంలో 108 సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయం అందిం చారు. కుమారికి పండంటి ఆడబిడ్డ జన్మించగా 108 వాహనలో తల్లీ బిడ్డను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా వున్నారు. పురుడు పోసిన ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సిబ్బంది సైదమ్మ, రేణుక, భవాణి, లావణ్య బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజినీ కృష్ణ, స్టేషన్ మేనేజర్ నోముల అంజయ్య లను ప్రతి ఒక్కరూ అభినందించారు. వీరందరినీ ఆర్టీసీ సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి. సజ్జనార్, ఐ.పి.ఎస్. హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్‌భవన్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమములో శాలువాతో సన్మానము చేసి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బస్ స్టేషన్లో జన్మించిన చిన్నారికి జీవత కాలపు ఉచిత బస్ పాస్ ప్రకటించిన సంస్థ యాజమాన్యం. బస్ స్టేషన్, లో పుట్టిన చిన్నారికి జీవత కాలపు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. గతంలో ఆర్టీసీ బస్సులు బస్ స్టేషన్లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్‌పాస్ ఇవ్వాలనే యాజమాన్యం తీసుకున్న నిర్ణ యం మేరకే ఈ ఆడ పిల్లకు బర్త్‌డే గిఫ్ట్‌గా ఉచిత బస్‌పాస్ మంజూరు చేస్తున్నట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో వి.రవీందర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అపూర్వరావు, జాయింట్ డైరెక్టర్ విజిలెన్స్, పి.వి. మునిశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్, ఎస్. కృష్ణకాంత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్, ఉషాదేవి, చీఫ్ పర్సనల్ మేనేజర్ పాల్గొన్నారు.

## ధర్మరక్షణకు పాటు పడతా ..

**బిజెపి కార్యకర్తలే నా సైన్యం ..కరీంనగర్ అభివృద్ధి నా లక్ష్యం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**మల్యాల ,జూన్ 19 (నినాదం న్యూస్)** తన రాజకీయ జీవితంలో ఎన్ని ఒడిదుడు కులు ఎదురైనప్పటికీ చివరగా ధర్మ రక్షణ కోసమే పాటు పడతానని కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ ఎంపీగా విజయం సాధించి కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటి సారిగా తెలంగాణలో అడుగుపెట్టిన బండి సంజయ్ బుధవారం తన ఇష్ట దైవమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రి పదవి చేపట్టిన అనంతరం కొండగట్టుకు వచ్చిన బండి సంజయ్ కు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొండగట్టు ఆలయ అర్చకులు బండి సంజయ్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్ పాత్రికేయులతో మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంతకాలం ధర్మ పరిరక్షణకు పాటుపడతానని అన్నారు. తెలంగాణతో పాటు జాతీయస్థాయిలో అవకాశం ఉన్నంత మేరకు ఆలయాల అభివృద్ధికి హిందూ బంధువులతో కలిసి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నా సైన్యం కార్యకర్తలేనని నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతి బిడ్డకు నేను రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రధానంగా రెండవసారి నన్ను ఎంపీగా గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నా ఇష్ట దైవమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కేంద్రమంత్రికి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపడాలని బహుకరించి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షులు బింగి వేణు, మల్యాల మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్, గాజుల మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు గర్జిస్తాం..

- ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ఏడు చెరువుల నీళ్లు తాగిస్తాం.
- హరీష్‌రావుపై చిల్లర మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం.
- గ్రూప్1లో వన్ ఈస్ట్ 100 పాటించాలి.
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు గర్జిస్తామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, మిడిమిడి జ్ఞానంతో హరీష్ రావు పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. హరీష్ రావు పై లేనిపోని విమర్శలు చేయడం మానుకొని పని ఎలా చేయాలో చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. హరీష్‌రావు విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున హరీష్‌రావు తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీల విషయంలో మాట్లాడరా తప్పా వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించలేదని అన్నారు. గ్రూప్‌వన్ కి వన్ ఈస్ట్ 100 పాటించాలని హరీష్‌రావు అడగడంలో తప్పేముందని అన్నారు. జీవన్‌రెడ్డి సీనియర్ నాయకుడు అయినప్పటికీ కనీస అవగాహన లేకుండా మాట్లాడడం బాధాకరమన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జీవన్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నప్పుడే వన్ ఈస్ట్ 100 కేటాయించిన విషయం మర్చిపోవద్దని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్లో కూడా ఒకటికి పదిహేను నిష్పత్తి ఉన్నప్పటికీ దానిని కూడా 100కు పెంచారని, తెలంగాణలో కూడా దానిని అమలు చేస్తే తప్పేముందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కూడా గ్రూప్ వన్ విషయంలో వన్ ఈస్ట్ 100 ఉండాలని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వన్ ఈస్ట్ 100 ప్రాతిపదికను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ గడిచిన 6నెలల్లో 6 గ్యారంటీ లాభలు పక్కన పెడితే 6 స్కాములు మాత్రం చేసిందని ఎద్దేవా చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో గ్యాస్ సబ్సిడీ రావడం లేదని, దీంతోపాటు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం కూడా పూర్తిస్థాయిలో జరగడంలేదని అన్నారు. సమస్యల అన్నిటిని పరిష్కరించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడు చెరువుల నీళ్లు తాగిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి విషయాన్ని తెలంగాణ ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు కర్రుకాల్చి వాతపెడతారన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు ఉన్నారు.

## నల్ల జీలకర్ర.. ఆరోగ్యానికి జీవగర్ర



తిరగమోతలో జీలకర్ర చిటపటలాడితేనే అందం. జీలకర్ర.. ఉప్పు.. నలిపి తింటే కడుపుబ్బరం పరార్! పోపులపెట్టెలో అగ్రతాంబూలం అందుకున్న జీలకర్రలో చాలారకాలు ఉన్నాయి. తిరగమోతలో జీలకర్ర చిటపటలాడితేనే అందం. జీలకర్ర.. ఉప్పు.. నలిపి తింటే కడుపుబ్బరం పరార్! పోపులపెట్టెలో అగ్రతాంబూలం అందుకున్న జీలకర్రలో చాలారకాలు ఉన్నాయి. సాదాసీదా జీలకర్రలో పోషకాలెన్నో! దీన్ని మించిన ఔషధి నల్ల జీలకర్ర. ఆయుర్వేదంలో నల్ల జీలకర్రను ఎక్కువగా ఉపయోగిస్తారు. అనేక రుగ్మతలను నయం చేసే నల్ల జీలకర్ర ప్రయోజనాలు మరెన్నో ఉన్నాయి. నల్ల జీలకర్రను చేదు జీలకర్ర అని కూడా అంటారు. జీర్ణవ్యవస్థ, మూత్రపిండాలు, కాలేయం, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఇది దివ్యౌషధంగా పనిచేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన వ్యర్థమైన కొవ్వును కరిగించడంలో నల్ల జీలకర్ర బేషుగ్గా పనిచేస్తుంది. బీపీని నియంత్రించడంతోపాటు చర్మవ్యాధులనూ అరికట్టడంలో దోహదం చేస్తుంది. నల్ల జీలకర్ర యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరస్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. శరీరంలో ఉండే వాపులను తగ్గించడంలో దగ్గు, జలుబు వంటి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలోనూ ఇది తోడ్పడుతుంది. నల్ల జీలకర్ర కషాయం తాగడం వల్ల సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని తయారుచేయడం కూడా తేలిక. ఒక గ్లాస్ నీటిలో ఒక టీ స్పూన్ నల్ల జీలకర్రను వేసి అర గ్లాస్ అయ్యేవరకు మరిగించి వడకట్టుకోవాలి. గోరువెచ్చని కషాయం పరగడుపున తాగడం వల్ల దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు. నల్ల జీలకర్ర పొడికి తేనెను కలిపి పరగడుపున తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

# హైపోస్పేడియస్ అంటే ఏమిటి?



మాకు బాబు పుట్టాడు. వయసు మూడు నెలలు. ప్రెగ్నెన్సీ సమయంలో చేసిన పరీక్షల్లో అన్నీ బాగానే ఉన్నాయని వైద్యులు చెప్పారు. కానీ, బాబు పుట్టిన తర్వాత పిల్లల వైద్యుడు పరీక్ష చేసి మూత్ర విసర్జన చేసే దారి కిందికి ఉందని, దీనిని హైపోస్పేడియస్ అంటారని చెప్పారు. తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాలంటున్నారు. ఇంత చిన్నారికి ఆపరేషన్ అంటే ఆందోళనగా ఉంది సలహా ఇవ్వగలరు. పుట్టుకతో కొంతమంది మగ శిశువుల్లో మూత్రం పోసే దారి చివర్లో కాకుండా, కింది భాగంలో ఉంటుంది. అయితే, పురుషాంగం కొంత వంకరగా ఉండొచ్చు. దీని తీవ్రత వేర్వేరు స్థాయుల్లో ఉంటుంది. దీనిని శస్త్రచికిత్స ద్వారానే సరి చేయాల్సి ఉంటుంది. మీరు చెప్పిన విషయాలను బట్టి అబ్బాయి సమస్యను హైపోస్పేడియస్‌గా చెప్పవచ్చు. బాబుకు ఆరు నెలలు వచ్చినప్పటి నుంచి ఏడాది వయసులోపు సర్జరీ చేయాలి. సమస్య తీవ్రతను బట్టి ఒకటి రెండుసార్లు శస్త్రచికిత్స అవసరం పడొచ్చు. కొన్నిసార్లు మూడోసారి కూడా చేయాల్సి రావొచ్చు. దీంతో సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుంది. ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సమస్య ఉన్న పిల్లలకు సర్‌కమ్ సెషన్ (సున్తి) చేయకూడదు. ఎందుకంటే ఆ ముందు చర్మాన్ని (ఫోర్ స్కిన్‌ను) ఈ ఆపరేషన్‌లో వాడుకుంటారు. కాబట్టి, ఇతరత్రా ఏ కారణాలు ఉన్నప్పటికీ.. సర్‌కమ్ సెషన్ చేయించకండి. మరో విషయం.. బిడ్డ పుట్టినప్పుడు శరీర నిర్మాణంలో ఏదైనా అవయవం క్రమం తప్పితే.. మిగతా అవయవాలన్నీ బాగానే ఉన్నాయా, లేదా అని పిల్లల వైద్యులు పరీక్షలు చేస్తారు. ఈ క్రమంలో పలురకాల స్కానింగ్‌లు కూడా చేస్తారు. అయితే, వాటికి సంబంధించిన వివరాలు మీరు తెలియపరచలేదు. మీరు పేర్కొన్నట్టు.. బాబుకు హైపోస్పేడియస్ సమస్య ఒక్కటే ఉందని తెలుస్తున్నది. కంగారు పడాల్సిన పనిలేదు.. ఇది పూర్తిగా నయమయ్యే సమస్యే! బాబును పీడియాట్రీషియన్‌కు, పీడియాట్రీషియన్ సర్జన్‌కు చూపించండి. వారి సూచన మేరకు శస్త్రచికిత్స చేయించండి. అయితే బాబుకు ఆరు నెలలు వచ్చిన తర్వాతే ఆపరేషన్ చేయాలని గుర్తుంచుకోండి. రెండేండ్లు వచ్చేలోపు శస్త్రచికిత్స ఎందుకు చేయాలంటే.. ఆలస్యమైతే పిల్లలు మానసికంగా కుంగిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే, ఊహ తెలియకముందే చేయించడం మంచిది. అంతేకాదు, సర్జరీ తర్వాత కూడా అడపాదడపా పిల్లల వైద్యుణ్ని కలుస్తుండటం అవసరం. ముఖ్యంగా టీనేజీ వచ్చిన తర్వాత ఒకసారి పరీక్ష చేయించి.. వైద్యుడి సలహా తీసుకుంటే మంచిది.

## కీరదోస కాయ
## జ్యూస్‌తో కొవ్వుకు చెక్


కీరదోస కాయ జ్యూస్ వరుసగా ఐదు రోజుల పాటు తాగడం వల్ల అధిక బరువు తగ్గడంతోపాటు పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు కరిగిపోతుందని చెబుతున్నారు. జీవనశైలిలో మార్పులు.. తగ్గిన శారీరక శ్రమ.. నిద్ర వేళల్లో తేడాలు.. ఉద్యోగ టెన్షన్లు.. తదితర కారణాలతో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కరించుకోవడానికి తేలికైన మార్గం ఉందని చెబుతున్నారు. కీర దోస జ్యూస్ సరైన పరిష్కారం అంటున్నారు. కీర దోస కాయలతో జ్యూస్ చేయడానికి వాటిని ముక్కలుగా కట్ చేయాలి. అయితే, వాటిని కట్ చేస్తున్నప్పుడు తొక్కలు తీయొద్దు. తొక్కలోనూ పలు రకాల పోషకాలు ఉంటాయి. ఈ ముక్కలు మిక్సీ జార్‌లో వేసి, కొన్ని కరివేపాకు ఆకులు, నీరు పోసి మిక్స్ చేసి గ్లాస్ లో తీసుకోవాలి. తాగే ముందు నిమ్మకాయలో సగం చెక్క రసం, కొంచెం జీలకర్ర పొడి కలిపి తాగాలి. ప్రతి రోజూ ఉదయం ఈ జ్యూస్ తాగొచ్చు. ఎప్పుడు తాగినా అంతకు ముందు రెండు గంటల పాటు కడుపు ఖాళీగా ఉండాలన్న సంగతి మరిచిపోవద్దు. పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును కరిగించేస్తుంది. శరీరం బరువు కూడా చాలా వేగంగా తగ్గిపోతుంది కూడా. కీర దోసలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటంతో ఈ జ్యూస్ తాగినప్పుడు కడుపు నిండిన భావన ఎక్కువగా ఉండటంతోపాటు తొందరగా ఆకలి కాదు. దీంతో తీసుకునే ఆహారం పరిమాణం తగ్గుతుంది. వేసవిలో కీర దోస ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో కీర దోస తినడం గానీ, జ్యూస్ గానీ తీసుకుంటే డీ హైడ్రేషన్ సమస్య తగ్గుతుంది.

## వాడే అన్ని టూత్‌పేస్టులూ సురక్షితమేనా



వాడే అన్ని టూత్‌పేస్టులూ సురక్షితమే అనుకుంటాం. కానీ ఈ విషయంలో కొంచెం ఆలోచించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. అన్ని టూత్‌పేస్టుల్లోనూ సోడియం లారైల్ సల్ఫేట్ (ఎస్ఎల్ఎస్) అనే ఒకే రకమైన ఉమ్మడి పదార్థం ఉంటుంది. ఇది మనకు మంచి కంటే చెడు ఎక్కువగా చేస్తుందట. కాబట్టి ఎస్ఎల్ఎస్ ఉండే టూత్‌పేస్టులను అస్సలే వాడకూడదని సూచిస్తున్నారు. లేబుల్ సరిగ్గా చూసి మరీ టూత్‌పేస్ట్ కొనాలని అంటున్నారు. సోడియం లారైల్ సల్ఫేట్ అనేది మురికిని వదలగొట్టే డిటర్జెంట్, సర్ఫెక్టెంట్. దీన్ని ఎన్నో రకాలైన వ్యక్తిగత రక్షణ, పారిశుద్ధ్య ఉత్పత్తుల్లో వాడతారు. ఎంతటి మురికినైనా శుద్ధి చేయడం, బాగా నురగనిచ్చే గుణాలకు ఎస్ఎల్ఎస్ ప్రసిద్ధిచెందింది. అందుకే శుభ్రతకు సంబంధించిన వస్తువుల్లో దీన్ని ఎక్కువగా వాడతారు. పైగా దంతాలు, చిగుళ్ల మీద ఉన్న పాచి, ఇతర చెత్తను కూడా ఇది శుభ్రం చేసేస్తుంది. కానీ, కొంతమందిలో మాత్రం ఇది నోట్లో చర్మం మంటకు దారితీస్తుంది. కురుపులు, పుండ్లు, నోరు పొడిబారడానికి కారణం కూడా కావొచ్చు. నోరు పొడిబారిపోతే సెన్సిటివిటీ, అసౌకర్యం మరింత పెరుగుతాయి. కొన్ని అరుదైన సందర్భాల్లో నోటి లోపల వాపు, దురద లాంటి అలర్జీ లక్షణాలు కూడా కనిపించవచ్చు. కొన్ని పరిశోధనల ప్రకారం సోడియం లారైల్ సల్ఫేట్ క్యాన్సర్ అభివృద్ధికి కారణం కూడా కావచ్చు. కాకపోతే దీనికి తగినన్ని శాస్త్రీయమైన ఆధారాలైతే అందుబాటులో లేవు. కొంతమంది నిపుణులు మాత్రం ఓరల్ కేర్ (నోటికి సంబంధించిన) ఉత్పత్తుల్లో సోడియం లారైల్ సల్ఫేట్ స్థాయిలు భద్రతా ప్రమాణాల పరిమితిలోనే ఉంటాయి. కాబట్టి క్యాన్సర్ ముప్పు ఏమీ ఉండకపోవచ్చని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈసారి మార్కెట్‌కు వెళ్లినప్పుడు టూత్‌పేస్ట్ డబ్బా మీద లేబుల్ తప్పకుండా గమనించండి. సోడియం లారైల్ సల్ఫేట్ (ఎస్ఎల్ఎస్) ఫ్రీ అని ఉన్న పేస్టును ఎంచుకోండి. ఇక నోట్లో సెన్సిటివిటీ, మంటగా అనిపిస్తుంటే దంత వైద్యుణ్ని సంప్రదించాలి. మీ అవసరాలకు తగిన టూత్‌పేస్టును వాళ్లు సూచిస్తారు. నోటి ఆరోగ్యం కోసం సున్నితమైన బ్రష్ ఉపయోగించాలి. ఫ్లాసింగ్ చేసుకోవాలి.

## జింక్ లోపంతో ఇమ్యూనిటీ ఇబ్బందులు




జింక్ లోపంతో ఇమ్యూనిటీ ఇబ్బందులు శరీరంలో పలు కీలక విధులను నిర్వర్తించడంలో అత్యవసర పోషకం జింక్ అత్యంత అవసరం. జింక్ పలు మొక్కలు, జంతు సంబంధిత ఆహారాల్లో సహజంగా లభిస్తుంది. శరీరంలో పలు కీలక విధులను నిర్వర్తించడంలో అత్యవసర పోషకం జింక్ అత్యంత అవసరం. జింక్ పలు మొక్కలు, జంతు సంబంధిత ఆహారాల్లో సహజంగా లభిస్తుంది. జింక్ సరైన రీతిలో శరీరానికి అందితే రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు గాయాలు సత్వరమే మానతాయి. చర్మ ఆరోగ్యం మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు కణాల వృద్ధిలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. పాల ఉత్పత్తులు, గుడ్లు, తృణధాన్యాలు, చేపలు, నట్స్, మాంసం, పప్పుధాన్యాలు, కొన్ని కూరగాయల్లో జింక్ సమృద్ధిగా లభిస్తుంది. జింక్ రోజువారీ అవసరాలకు తగినంతగా తీసుకోకుంటే ఆరోగ్యంపై పెనుప్రభావం చూపుతుంది. జింక్ లోపంతో తలెత్తే లక్షణాలను, లోపాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటిస్తూ జింక్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. రోజూ జింక్ ఎంత పరిమాణంలో తీసుకోవాలి..! నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులు రోజుకు 11ఎంజీ, మహిళలు 8ఎంజీ చొప్పున రోజుకు జింక్‌ను తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు 11ఎంజీ, 12ఎంజీ తీసుకోవాలి.

## ఆ అలవాట్లు ఆరోగ్యానికి హానికరం.. మానేస్తేనే మనుగడ



తరచుగా మాంసాహారం తినడం, ఒంటరిగా ఉండటం, టీవీ చూస్తూ చిరుతిళ్లు ఆరగించడం, పనిలో పడి నిద్రను వాయిదా వేయడం.. ఇవన్నీ మన రోజువారీ జీవితంలో సర్వసాధారణమైన విషయాలు. కానీ ఈ అలవాట్లు ఆరోగ్యానికి హానికరమని హెచ్చరిస్తున్నారు నిపుణులు. వీటిలో ఏ అలవాటు అధికంగా ఉన్నా దానిని వెంటనే మానుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇంతకీ ఈ అలవాట్లు ఎలాంటి ముప్పులు తెస్తాయంటే కొందరికి ముక్కలేనిదే ముద్ద దిగదు. తరచూ చికెనో, మటనో, చేపలో వండుకుని తింటూ ఉంటారు. మాంసాహారం తింటే శరీరానికి ప్రొటీన్ పుష్కలంగా అందుతుందని బలంగా నమ్ముతారు. అయితే తరచుగా మాంసాహారం తినడం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసాహారం తినడం వల్ల క్యాన్సర్ ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కొందరు సోలో బతుకే సో బెటరు అనే భ్రమలో ఉంటారు. నలుగురిలో కలవకుండా ఒంటరిగా బతుకీడుస్తుంటారు. అయితే, ఇలా తమలో తామే ఉండటం వల్ల వచ్చే తాత్కాలిక ఆనందం కన్నా%ొ% దీర్ఘకాలంలో కలిగే అనర్థాలే అధికమని పలు పరిశోధనల్లో తేలింది. మానసికంగా ముభావంగా ఉండటం వల్ల శారీరక సమస్యలూ తలెత్తుతాయి. అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు, స్థూలకాయం, రోగనిరోధకశక్తి తగ్గడం లాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. సో.. సోలోగా ఉండకండి. కాలాన్ని పదిమందితో జాలీగా గడపండి. సరైన భంగిమలో కూర్చోకపోవడం, ఒకే భంగిమలో ఎక్కువ సమయం కూర్చుని ఉండటం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. టీవీ చూస్తూ.. చిత్రవిచిత్రంగా ఆసీనులవుతుంటారు. పైగా టీవీ చూస్తూనే తినడం వంశాచారంగా భావిస్తారు. ఇలా టీవీకి కండ్లప్పగించి భోజనానికి కూర్చుంటే తిండిపై పట్టు కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, అధికంగా తినడం.. లేదంటే సగానికే చేతులు కడుక్కోవడం చేయాల్సి వస్తుంది. అంతేకానీ, సరైన మోతాదులో ఆహారం తీసుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని పలు సర్వేలు చెబుతున్నాయి. ఇదిలాగే కొనసాగితే అది రోగనిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అన్నిటినీ మించి రాత్రిపూట టీవీ, మొబైల్స్‌కు అంకితం కాకుండా ఉండటం మంచిది.

### మోటార్ బైక్స్‌లో ఓలా ఎలక్ట్రిక్ ఎంట్రీ..
# వచ్చే ఏడాదే రోడ్‌స్టర్ లాంచింగ్..!



ఎలక్ట్రిక్ టూ వీలర్స్ మార్కెట్లో రారాజుగా కొనసాగుతున్న ఓలా ఎలక్ట్రిక్ తాజాగా ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ ఆవిష్కరణకు సిద్ధమైంది. ఈవీ టూ వీలర్స్‌లో ఓలా ఎలక్ట్రిక్‌కు 30 శాతానికి పైగా మార్కెట్ వాటా ఉంటుంది. ఎస్1 ప్రో, ఎస్1 ఎయిర్, ఎస్1ఎక్స్ ఎలక్ట్రిక్ స్కూటర్లతో మార్కెట్లో దూసుకెళ్తున్న ఓలా ఎలక్ట్రిక్.. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రథమార్ధ భాగంలో తొలి ఎలక్ట్రిక్ మోటారు సైకిల్‌ను ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కోసం ఇటీవలే 'సెబీ'కి డీఆర్‌హెచ్పీ సమర్పించిన ఓలా ఎలక్ట్రిక్.. 'గతేడాది డిసెంబర్‌లో ఓలా ఎస్1ఎక్స్ (2 కిలోవాట్స్).. 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే ఓలా ఎస్1ఎక్స్ (3 కిలోవాట్స్) కెపాసిటీ గల ఈవీ స్కూటర్ల డెలివరీ ప్రారంభించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్థభాగంలో డైమండ్ హెడ్, అడ్వెంచర్ , రోడ్‌స్టర్ క్రూయిజర్ మోటారు సైకిళ్లను ఆవిష్కరిస్తుంది' అని పేర్కొంది. ఓలా క్రూయిజర్, ఓలా అడ్వెంచర్, ఓలా రోడ్‌స్టర్, ఓలా డైమండ్ హెడ్ పేర్లతో నాలుగు మోటారు సైకిళ్లను గతేడాది ఎం1 సైబర్ రేసర్ కాన్సెప్ట్‌లో ఓలా ఎలక్ట్రిక్ ప్రదర్శించింది. చంకీ టైర్లతో కూడిన అల్లాయ్ వీల్స్, యూఎస్డీ ఫోర్క్స్, ట్విన్ డిస్క్ బ్రేక్ సెటప్‌తో వస్తోంది ఓలా రోడ్ స్టర్. స్లీక్ రాప్ రౌండ్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, ఇంటిగ్రేటెడ్ ఎల్ఈడీ వింకర్స్ తదితర ఫీచర్లు ఉంటాయి. వివిధ సెగ్మెంట్లలో విస్తృత శ్రేణి కస్టమర్ల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా వెళుతున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. దీర్ఘకాలికంగా వ్యూహాత్మకంగా ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్ల సెగ్మెంట్‌లోకి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## ఎయిర్ టెల్ కొత్త ప్రీపెయిడ్ ప్లాన్.. ఇవీ డిటైల్స్..!




ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ యూజర్ల కోసం కొత్త ప్రీపెయిడ్ ప్లాన్ సెలెంట్‌గా అందుబాటులోకి వచ్చింది. రూ.279 విలువ గల ప్రీ పెయిడ్ ప్లాన్‌పై వ్యాలిడిటీతో పాటు అపరిమిత కాల్స్ ఫెసిలిటీ కల్పించింది. ఎయిర్ టెల్ కొత్త ప్రీపెయిడ్ ప్లాన్.. ఇవీ డిటైల్స్..! ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ యూజర్ల కోసం కొత్త ప్రీపెయిడ్ ప్లాన్ సెలెంట్‌గా అందుబాటులోకి వచ్చింది. రూ.279 విలువ గల ప్రీపెయిడ్ ప్లాన్‌పై వ్యాలిడిటీతోపాటు అపరిమిత కాల్స్ ఫెసిలిటీ కల్పించింది. ఇది 45 రోజుల వరకూ ఉంటుంది. ఈ ప్లాన్ సాధారణంగా 28 లేదా 30 రోజుల వరకూ మాత్రమే ఉంటుంది. కానీ తాజా కొత్త ప్రీ పెయిడ్ ప్లాన్ కింద మరో 15 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అన్ లిమిటెడ్ వాయిస్ కాలింగ్, లోకల్, ఎస్టీడీ తదితర వసతులు లభిస్తాయి. 6జీబీ డేటాతో 70 రోజుల వ్యాలిడిటీతో రూ.395 ప్లాన్, రూ.455తో 84 రోజుల వ్యాలిడిటీ ప్రీ పెయిడ్ ప్లాన్ ప్రకటించింది.

మార్కెట్

# మళ్లీ టాప్‌లోకి వచ్చేసిన ఎలన్ మస్క్..!



టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ తిరిగి ప్రపంచ కుబేరుల్లో నంబర్ వన్ స్థానానికి చేరుకున్నారు. బ్లూంబర్గ్ ఇండెక్స్ నివేదిక ప్రకారం 210.1 బిలియన్ డాలర్ల నికర సంపదతో ఎలన్ మస్క్ మొదటి స్థానంలోకి వచ్చేశారు. ఇప్పటి వరకూ తొలి స్థానంలో ఉన్న అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ 206.6 బిలియన్ డాలర్లతో రెండో స్థానానికి, 200.4 బిలియన్ డాలర్లతో బెర్నార్డ్ అర్నాల్డ్ మూడో స్థానానికి చేరుకున్నారు. ఎలన్ మస్క్, జెఫ్ బెజోస్, బెర్నార్డ్ అర్నాల్డ్ మధ్య గత నెల 29 నుంచి పోటీ కొనసాగుతున్నది. తాజాగా టెస్లా షేర్లు పుంజుకోవడంతో ఎలన్ మస్క్.. ప్రపంచ కుబేరుల్లో మొదటి స్థానంలో నిలిచారు. ఇటీవలి టెస్లా వాటాదారుల వార్షిక సమావేశంలో సంస్థ సీఈఓగా ఎలన్ మస్క్‌కు 58 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీకి ఆమోదం లభించింది. దీనికి తోడు తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వెంచర్ ఎక్స్ఏఐలో 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు. కంపెనీలో ఎలన్ మస్క్ 65 శాతం వాటా కలిగి ఉన్నారు. దీంతో టెస్లా షేర్లు లాభాలు గడించాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ ఆశ్చర్యకర రీతిలో ఎన్నికలు ప్రకటించడంతో ఎల్వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ అర్నాల్డ్ వ్యక్తిగత సంపద దాదాపు 13 బిలియన్ డాలర్లు హరించుకుపోయింది.

### దంచికొడుతున్న ఎండలు..!
# మండుతున్న కూరగాయల ధరలు..!



దేశ రాజధాని ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో వడగాలులు వీస్తున్నాయి. అదే సమయంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. వాటి ప్రభావం వంటిల్లుపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నది. ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా పండ్లు, కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దంచికొడుతున్న ఎండలు..! మండుతున్న కూరగాయల ధరలు..!దేశ రాజధాని ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో వడగాలులు వీస్తున్నాయి. అదే సమయంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. వాటి ప్రభావం వంటిల్లుపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నది. ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా పండ్లు, కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గతవారం రోజుల్లో పలు కూరగాయల ధరలు డబుల్ అయ్యాయి. ఎండలకు పంటలు ఎండిపోతుండగా.. మార్కెట్‌కు తీసుకువచ్చిన కూరగాయలు సైతం పాడైపోతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. దీని ప్రభావంతో మార్కెట్‌లో ధరలు భారీగా పెరిగాయి. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలోని అతిపెద్ద ఆజాద్‌పూర్ మార్కెట్‌లో కూరగాయల సరఫరా పడిపోయిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. హిమాచల్ చెందిన 25 కిలోల టమాటాను రూ.1000కి చేరింది. కర్ణాటకలో పొలాల నుంచి తీసుకువస్తున్న టమాటకు కిలోకు రూ.40 ధర పలుకుతున్నది. వారం కిందట క్యాప్సికం కిలో ధర రూ.50-రూ.60 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో ధర రూ.110 వరకు పలుకుతున్నది. గతంలో రూ.80 నుంచి రూ.100 పలికిన నిమ్మకాయలు ప్రస్తుతం కిలో రూ.160కి పెరిగాయి. బెల్లం కిలో రూ.150 నుంచి రూ.170కి చేరింది. ఇక యాపిల్, మామిడి, దానిమ్మ, బొప్పాయి, పుచ్చకాయ, సీజనల్ ఫ్రూట్, కొబ్బరిబోండాల ధరలు సైతం 25 నుంచి 30శాతం వరకు ధరలు పైకి చేరాయి. ఆకుకూరల ధరలు పెరగడంతో మార్కెట్‌లో బంగాళాదుంపలకు డిమాండ్ పెరిగింది. అయితే, సరఫరా మాత్రం అంతంతమాత్రంగానే ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. బంగాళాదుంపలు ప్రధానంగా యూపీ, బెంగాల్ నుంచి ఎక్కువగా సరఫరా అవుతుంది. శీతాకాలంలో ప్రతికూల వాతావరణంతో దిగుబడి తక్కువగా ఉన్నది. కోల్డ్ స్టోరేజీల నుంచి తీసుకువచ్చిన ఆలుగడ్డలు పాడైపోతున్నాయి. మండుతున్న ఎండలకు పొలాల్లో ఆకుకూరలు మండిపోతున్నాయి. సోరగాయలు, బెండకాయలు, టమాటా మొక్కలు మాడిపోతున్నాయని.. ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు పెట్టినా మొక్కలు బతకడం లేదని రైతులు వాపోతున్నారు. ఎండలు, వర్షాల లేమితో కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో జూన్‌లో టోకు ద్రవ్యోల్బణం మూడు శాతానికి పెరగవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్న సూచీలు.. !

**అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్న సూచీలు.. !**

దేశీయ స్టాక్ మార్కెట్లలో బుధవారం చివర్లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో ఇండెక్సులు స్వల్ప లాభాలతో ముగిశాయి. అటు బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఇటు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా ప్రైవేట్ బ్యాంకుల దన్నుతో తాజాగా సరికొత్త రికార్డులు నమోదు చేశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 77,852 పాయింట్ల జీవితకాల గరిష్టాన్ని తాకి, ట్రేడింగ్ ముగిసే సమయానికి 36 పాయింట్ల లబ్ధితో 77,337 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం అంతర్గత ట్రేడింగ్‌లో 23,664 పాయింట్ల ఆల్ టైం రికార్డు నెలకొల్పి ముగిసే సమయానికి 23,516 పాయింట్ల వద్ద స్థిర పడింది. బీఎస్ఈ-30 సెన్సెక్స్‌లో యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాక్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ స్టాక్స్ ఒక శాతం నుంచి మూడు శాతం మధ్య లాభాలు గడించాయి. మరోవైపు టైటాన్, మారుతి సుజుకి, ఎల్ అండ్ టీ, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్ గ్రిడ్, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, హెచ్‌యూఎల్ తదితర స్టాక్స్ 3.4 శాతం వరకూ పతనం అయ్యాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 46,442.9 పాయింట్ల ఆల్ టైం రికార్డు స్థాయికి చేరుకుని ట్రేడింగ్ ముగిసే సమయానికి 45,833.5 పాయింట్ల (0.91 శాతం నష్టం) వద్ద స్థిర పడింది. మరోవైపు స్మాల్ క్యాప్ సైతం 51,968.25 పాయింట్ల రికార్డు స్థాయికి దూసుకెళ్లి ట్రేడింగ్ ముగిసే వేళకు 51,393 పాయింట్లు (0.58 శాతం నష్టం)తో ముగిసింది. నిఫ్టీ బ్యాంక్ రెండు శాతం లాభంతో ముగియగా, ఇంట్రాడే ట్రేడింగ్ లో 51,957 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఫారెక్స్ మార్కెట్లో యూఎస్ డాలర్ మీద రూపాయి మారకం విలువ రూ.85.4538 వద్ద ముగిసింది.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** పిల్లల మానసిక, శారీరక అభివృద్ధిలో క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని కలిగించడంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల్లో స్నేహభావం, ఐకమత్యం పెంపొందుతాయని చెప్పారు. ఒక జట్టుగా ఉండటం వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి వుంటే దేనినైనా సాధించగలుగుతామని అన్నారు. క్రీడల ద్వారా క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉ టుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకుగాను గొప్ప లక్ష్యంతో నిర్వహించిన బడిబాట కార్యక్రమం మంచి ఫలితాలను సాధించిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంని కలిసిన ఎమ్మెల్యే పాల్వాయి



**కాగజ్ నగర్ జూన్ 19 (నినాదం న్యూస్)** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఫారెస్టు అధికారుల అత్యుత్సాహం వల్ల పోడు రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని సచివాలయంలో బుధవారం కలిసి వివరించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గారు పోడు రైతుల విషయంలో పట్టుదలకు పోవద్దని అధికారులకు సూచించారు.

### బేబీ సహస్ర కుటుంబానికి

## అండగా ఉంటాం..

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు గౌడ్
- నిందితుడికి ఎలాంటి న్యాయ సహాయం అందించమని ఏకగ్రీవ తీర్మానం.



**సుల్తానాబాద్, జూన్ 19 (నినాదం న్యూస్):** బేబీ సహస్ర కుటుంబానికి అండగా నిలుస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు గౌడ్ స్పష్టం చేశారు. ఇటీవల సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామశివారులో ఆరేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన సం ఘటన తెలిసిందే.ఈ సంఘటనపై బుధవారం సుల్తానాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిందితుడికి ఎలాంటి న్యాయ సహాయం అందించకూడదని ఏకగ్రీవంగా తీర్మానించారు.అలాగే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న పెద్దపల్లి, గోదావరిఖని, మంథని,నంది మేడారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిందితుడికి ఎలాంటి న్యాయ సహాయం అందించ కూడదని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు గౌడ్ విజ్ఞప్తి చేసారు.

## ఎమ్మెల్యే కోవా లక్ష్మిచే కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆసిఫాబాద్ మండలానికి మంజూరైన 66 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి,భాజపా సీనియర్ నాయకులు,జడ్పీటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగేల నాగేశ్వరావు, తో కలసి కల్యాణ లక్ష్మి,,షాది ముబారక్ చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉండడం వలన కళ్యాణా లక్ష్మి చెక్కుల పంపిణీ ఆలస్యం అయిందని అన్నారు, లక్ష పదహారు వేల రూపాయలు ఆడపిల్లల పెళ్ళిలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు,ఈ కార్యక్రమం లో ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్,సింగిల్ విండో ఛైర్మెన్ అలిబీన్ అహ్మద్,తహశీల్దార్ శ్రీనివాస్ ,డిప్యూటీ తహశీల్దార్ పోచయ్య తదితరులు ఉన్నారు,

### చెడు వ్యసనాలకు

## దూరంగా ఉండాలి

### టూ టౌన్ ఎస్ఐ రమేష్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్)** నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా,ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని,అదేవిధంగా క్రీడల పట్ల మక్కువ చూపి ఆరోగ్యవంతంగా తయారు కావాలని బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ రమేష్ కోరారు.పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 10,12 వార్డులకు చెందిన యువతకు వాలీబాల్,క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ప్రతిరోజు క్రీడల సాధన వలన శరీర దారుఢ్యం మెరుగుపడడమే కాకుండా,మేధాశక్తి పెంపొందుతుందని అన్నారు.ఈ దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లోనే ఉందని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు,చదువు పట్ల మక్కువ చూపి దేశాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.యువకులు గంజాయి,జూదం లాంటి చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా,చదువుపై ప్రత్యేక దృష్టిసారించి ఉన్నత ఉద్యోగాలు సాదించి పుట్టి పెరిగిన ఊరు,తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని కోరారు.గ్రామాలలో అసాంఘిక శక్తులు సంచరించినట్లయితే వారి సమాచారం స్థానిక పోలీసులకు అందించాలని ఎస్ఐ స్థానిక యువకులకు పిలుపునిచ్చారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...





**సుల్తానాబాద్,జూన్ 19(నినాదం న్యూస్):** ఏఐసిసి అగ్రనేత ఎంపి రాహూల్‌గాంధి పుట్టిన రోజువేడుకలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అగ్రనేత 54 జన్మదిన వేడు కలను పురస్కరించుకొని కేకుకట్‌చేసిమిఠాయి లు పంచారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు మా ట్లాడుతూ రాహూల్‌గాంధికి 54 వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో ఉం డాలని ఆకాంక్షించారు.భారతదేశంలో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ది చెప్పడం కోసం నాలువేల కి లోమీటర్లు భారత్‌జోడో యాత్ర నిర్వహించి దేశ ప్రజలందరిని ఒకే తాటి పైకి నడిపించిన ప్రజానా యకుడు రాహూల్‌గాంధి అని అన్నారు. అనం తరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మినుపాల ప్రకాశరావు,దామోదర్రావు, శ్రీగిరి శ్రీనివాస్,గాజుల రాజమల్లు,పన్నాల రాములు,చిలుక సతీష్,వేగోళం అబ్బయ్య గౌడ్, ముస్త్యాలరవీందర్,అమిరిశెట్టి తిరుపతి,రాజ లింగు,గర్రెపల్లి జానీ,రఫీక్,కోట శ్రీనివాస్తోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు.

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి: కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అన్ని శాఖ ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. ఈనెల 12న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లా పర్యటనలో భాగంగా వాంకిడి మండలం సవాతి గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై బుధవారం జిల్లాకేంద్రంలోని సమీకృత కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. విద్య, భవనాలు, రోడ్లు, భూములు, ఇండ్ల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు తెలిపారు. రానున్నది వర్షాకాలం కావడంతో గిరిజన గ్రామాల్లో అత్యవసరమైన చోట రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు సత్వరమే చేపట్టాలన్నారు. విద్య, వైద్యంకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వమండలాధికారి లోకేశ్వరరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, విద్యాశాఖ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారులకు

## నివాస స్థలాలు కేటాయించాలి




**మంథని జూన్ 19 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం నివాస స్థలాలు కేటాయించాలని తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కోరుతూ వినతి పత్రం అందజేశారు. బుధవారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారులు మంత్రి శ్రీధర్ బాబును సన్మానించి, ఉద్యమకారులకు 250 గజాల నివాస స్థలం ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీచేసి, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండే ఐలయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, పెద్దపెల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, కాశిపేట సాంబన్న, పల్లె రాజయ్య, గాజుల భూమయ్య, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు చర్యలు

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 19( నినాదం):** సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. బుధవారం డిఎం హెచ్ఓ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ యుక్తంగావైద్యాధికారులకు, ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలకు సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు కారక వ్యాధని పేర్కొన్నారు. శరీరంలోని చిన్న రక్తనాళాల ద్వారా కదిలే సామర్థ్యాన్ని తగ్గిస్తుందన్నారు. రక్త ప్రసరణలో అడ్డంకిని కలిగిస్తుందన్నారు. సికిల్ సెల్స్ లో ఆక్సిజన్ మోసుకొని వెళ్లే సామర్థ్యం తగ్గి పోవడం వల్ల శరీరంలోని ఏదైనా భాగంలో కణజాలం అవయవ నష్టం జరగవచ్చని తెలిపారు. రక్త కణాల తగ్గుదల (రక్తహీనత), కళ్ళు పసుపు రంగులోకి మారడం, శరీరం, కీళ్లలో తీవ్రమైన నొప్పులు, ఊపిరి ఆడకపోవడం, ఆయాసం వాటి లక్షణాలు ఉంటాయన్నారు. పునరావృత అంటు వ్యాధులు, గర్భధారణ సమయంలో అవయవ నష్టం వంటి లక్షణాల ద్వారా గుర్తించవచ్చని అన్నారు. సికిల్ సెల్ వ్యాది వస్తే భయపడాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక కేంద్రాలు, సబ్ సెంటర్లలో వీటిపై క్యాంపులు అవగాహనా సదస్సులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలో గల గిరిజన నివాసాలలో గల కుంటుంబాలకు జూన్ 20 నుంచి జూలై 7 వరకు వరకు అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



**కాగజ్ నగర్ జూన్ 19 (నినాదం న్యూస్ ):** కొమరం భీమ్ జిల్లా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు దాదాపు 170 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఐసిఐసిఐ మరియు ఎస్ బ్యాంకులలో రిలేషన్షిప్ ఉద్యోగాల భర్తీ కొరకు ఈజాబ్‌మేళా నిర్వహించడం జరి గింది. జిల్లా ఉపాధి కల్పనాధికారి రవికృష్ణ మాట్లాడుతూ యువత ఇలాంటి జాబ్ మేళాలో పాల్గొనడం ద్వారా ప్రైవేటు రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మీనరసింహం మాట్లా డుతూ డిగ్రీ పూర్తి చేసిన యువత ఖాళీగా ఉండకుం డా ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. అనం తరం 35 మంది మొదటి దశలో ఎంపిక కాగా వీరికి ఆన్ లైన్ ద్వారా రెండవ దశ ఎంపిక ప్రక్రియ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో టాస్క్ ప్రతినిధి సాయి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్ మెంట్ సెల్ ఇన్చార్జి డి.జనార్థన్,డా.వి.దేవేందర్ పాల్గొన్నారు.

### నిర్ణీత ధరలకే విత్తనాలు..

# ఎరువులు విక్రయించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** విత్తనాలు, ఎరువులను ఎక్కువ ధరలకు విక్రయిస్తే డీలర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం రోజున కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల గోదాంను, ధరల పట్టికను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాన్ని సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని తెలిపారు. ప్రతి షాపు ముందు డీలరు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ, ఎరువులు, విత్తనాల ధరల పట్టిక వివరాలను ఉంచాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను రోజువారీగా రిజిష్టర్లో పొందుపరచాలని చెప్పారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. దళారులు, డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలు అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ నూతన స్వర్ణకార సంఘం ఏర్పాటు



**కాగజ్ నగర్ జూన్ 19 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లాకాగ జ్ నగర్ పట్టణ నూతన స్వర్ణకార సంఘం బుధవారం ఏర్పాటైంది. అధ్యక్షునిగా బొజ్జ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా వొజ్జ కేశవుల రవికుమార్, కోశాధికారిగా ఏలేశ్వరం అఖిల్ కుమార్, గౌరవాధ్యక్షులుగా బ్రహ్మంచారి, ఉపాధ్యక్షులుగా గన్నవరం శ్రీధర్ చారి, సహాయ ప్రధాన నర్సింగో జు రవి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా అభిలాష్ అశోక్ తదితరులు ఎన్నికయ్యారు ఎన్నికైన వారిని జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు నలగొండ శ్రీరాములు, బొజ్జ పద్మాకర్, పోలోజు శ్రీనివాస్, నర్సింగోజు సత్యనారాయణ, యుఎన్ చారి జిల్లా కార్యవర్గ సభ్యులు అభినందించారు.

## అద్దె కోసం ఎంపిడిఓ కార్యాలయానికి తాళం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజక వర్గంలోని కన్నెపల్లిలో అద్దెకు ఇచ్చిన ఎంపిడిఓ కార్యాలయానికి చెందిన అద్దె చెల్లించడంలేదని ఎంపిడిఓ కార్యాలయానికి ఆ భవన యజమాని తాళం వేసిన సంఘటన బుధవారం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది.వివరాల్లోకి వెలితె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన మండలాల విభజన ఏర్పాటు చేసిన క్రమంలో మం డలాల విభజనలో భాగంగా మంచిర్యాల జిల్లాలో కన్నెపల్లి మండలం భీమిని మండల నుండి విడిపోయి నూతనంగా ఏర్పడింది.ఆ మండలానికి కావలసిన కార్యాల యాలను అద్దెకు తీసుకో వాలని నాటి ప్రభుత్వం సూచించింది.దీంతో మండల ఎంపిడిఓ కార్యాలయం నిర్వహణ కోసం నెలకు 4వేల500 అద్దె చొప్పున జూలై2018లో స్థానికంగా ఓభవనాన్ని అప్పటి అధికారులు అద్దెకు తీసుకున్నారు.అప్పటి నుండి12నెలలు కిరాయి చెల్లించిన ప్రభుత్వం గత 26నెలల కిరా యి చెల్లించలేదు.దీంతో భవన యజమాని ఎంపిడిఓ కార్యాలయా నికి బుధవారం తాళం వేశాడు. ఆయన మాట్లాడుతు తనకు రావాల్సిన 26నెలల కిరాయిడబ్బులు చెల్లించాలని అడిగితె అధికారులు కాలం వెల్లదీస్తు తనను కార్యాలయం చుట్టు తిప్పించుకుంటున్నారని భవన యాజమాని గంగా మురళీధర్ రావు ఆరోపించారు.అద్దె రూపంలో తనకు ఇంకా 1లక్ష 17వేల రూపాయల అద్దె డబ్బులు రావాల్సి ఉందని తనకు కావాల్సిన అద్దెడబ్బులు ఇచ్చేం తవంకు ఎంపిడిఓ కార్యాలయానికి తాళం తీసే ప్రసక్తే లేదని ఆయన భీష్మించుకుని కూర్చు న్నాడు. దీంతో చేసేదేంలేక స్థానికఅధికారులు అక్కడినుండి అధికారులకు సమాచారం అందజేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క,డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు.అనంతరం సేవా మార్గంలో ఆ పార్టీ శ్రేణులు ముందుకు కదిలారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ..దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్‌గాంధీఅని పేర్కొన్నారు.అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ వ్యక్తిత్వమని, అణగారిన వర్గాల పక్షాన నిలబడాలన్నది ఆయన దృక్పథం అని అన్నారు.రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కుడ్మెత విశ్వనాథ్ రావు ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్,జైనూర్ మండల అధ్యక్షుడు షేక్ ముఖిద్,లింగాపూర్ మండల అధ్యక్షుడు లోకేందర్ ,నాయకులు రషీద్,జమీర్,అమృత్ రావు, పంద్రం షేకు, ప్రకాష్,గంగారాం,నాగోరావు,సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పస్తులు ఉంటున్న ప్రభుత్వ ఆసుపత్రి

# కాంట్రాక్టు కార్మికులు

**ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్....**



**సుల్తానాబాద్, జూన్ 19 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు లేక పస్తులు ఉంటున్నారని అంటూ కడారి సునీల్ ప్రభుత్వా న్ని సూటిగా ప్రశ్నించారు.అలాగే ఏడు నెలల వే తనాలు పిఎఫ్ వ్యక్తి గత స్లిప్పులు ఇవ్వాలని, ప్ర భుత్వ గెజిట్ జీవో ప్రకారంగా 15వేల5 వందల వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం 10వేల5 వం దలు చెల్లిస్తూ చేతులుదులుపుకోవడం ఏమి టని అడిగారు.కార్మికుల నిత్యం భయభ్రాంతుల మధ్యన విధులు నిర్వహించడం జరుగుతుంద ని,కనీసం జీతాలు ఎప్పుడు ఇస్తారు అని అడిగే స్వేచ్ఛ కూడా కార్మికులకు లేకపోవడం విడ్డూరం గా వింతగా ఉందన్నారు.వేతనాలు వెంటనే చె ల్లించి వ్యక్తిగత పిఎఫ్ స్లిప్పులు అందించి ప్రభు త్వ జీవో ప్రకారంగా వేతనాలు అమలు చేయా లని డిమాండ్ చేస్తూ బుధవారం సుల్తానాబాద్ సూపరిటెంట్ ,ఆర్ఎమ్ అధికారికి వినతి పత్రం అందజేశారు.వేతనాలు రెండు రోజులలో రాక పోతే మెరుపు సమ్మె చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాధా రమేష్, రా కేష్, అనిల్, రమ్యశ్రీ,సునీత నాగమణి,సాహిత్య,హేమ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి

## తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ త్రైమాసిక సమీక్ష సమావేశం

### వ్యవసాయరంగానికి ఇచ్చే రుణాల విషయంలో ఉదారంగా వ్యవహరించాలి : బ్యాంకర్ల సమావేశంలో మంత్రులు








**హైదరాబాద్, జూన్ 19 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) నేడు తన 41వ త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక) కె. రామకృష్ణ రావు, ఐ.ఎ.ఎస్బీ ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్, కమల్ ప్రసాద్ పట్నాయక్బీ నాబార్డ్ సిజిఎం సుశీల చింతల ఎస్బీఐ సిజిఎం రాజేష్ కుమార్బీ ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ జిఎం దేబాశిష్ మిత్రా ఎస్ఎల్బీసీ కన్వీనర్, మరియు ఎస్బీఐ, ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, ఆర్ఆర్బీ ల నుండి కార్యనిర్వాహకులు మరియు తెలంగాణ ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలోని బ్యాంకుల పనితీరును వివరిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలోని బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.7,79,953.14 కోట్లకు, రుణాలు రూ.9,79,058.54 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. సీడీ నిష్పత్తి 125.53% కి పెరిగిందనీ, రూ.64,940 కోట్ల విలువైన స్వల్పకాలిక ఉత్పత్తి రుణాలు, రూ.47,935 కోట్ల పెట్టుబడి రుణాలు, రూ.1,07,483 కోట్ల ఎంఎస్ఎంఇ రుణాలు, ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద రూ.10,905 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. ప్రాధాన్యత రంగాలకు రూ.2,28,988 కోట్లు పంపిణీ చేశామన్నారు. ఆర్థిక సమ్మిళితం పరంగా, రాష్ట్రంలో బ్యాంకులు లేని గ్రామీణ కేంద్రాలు లేవన్నారు. 117.94 లక్షల పిఎంజేడీవై ఖాతాలు తెరిచామనీ, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద 151.88 లక్షల మందికి, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద 65.26 లక్షల మందికి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. 19.21 లక్షల మంది అటల్ పెన్షన్ యోజనకు చందాదారులుగా చేరారని తెలిపారు. పీఎం స్వనిధి ట్రాంచ్ 1, 2, 3 కింద వరుసగా 4,17,815, 2,04,453, 41,823 మంది స్ట్రీట్ వెండర్లకు రుణాలు మంజూరు చేశామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద రూ.2401 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలోని బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ప్రారంభించారు. రూ.6,33,777.48 కోట్ల రుణ పంపిణీ, ప్రాధాన్యత రంగాలకు రూ.2,80,550.80 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.1,34,138.01 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో బ్యాంకులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంచనా వేసిన వృద్ధి కంటే వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు మరియు లక్ష్యాలను సాధించడంలో బ్యాంకుల మద్దతును కోరారు. ఆయిల్ పామ్ సాగుకు బ్యాంకుల ద్వారా మరింత రుణాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు బ్యాంకులు మరిన్ని రుణాలను అందించాలని ఆయన కోరారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, వివిధ లక్ష్యాలను సాధించడంలో బ్యాంకుల ప్రయత్నాలను ప్రశంసిస్తూ, బలహీన వర్గాలకు మరియు స్వయం సహాయక సంఘాలకు కూడా రుణాలను విస్తరించడంలో బ్యాంకులు మరింత దయతో వ్యవహరించాలని కోరారు. ఇంకా, మరిన్ని మైక్రో ఎంటర్ప్రైజెస్ క్రెడిట్ లింక్ చేయబడాలని, ఇది దృష్టాంతంలో గణనీయమైన మార్పును తీసుకువస్తుందని ఆయన తెలియజేశారు. ప్రాధాన్యతా రంగ రుణాల దృక్కోణంలో, బలహీన వర్గాలకు వ్యవసాయం, గృహనిర్మాణం మరియు విద్యా రుణాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యతా రంగ రుణాలలో బ్యాంకులు మరింత బహిర్గతం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సహాయ సహకారాలు బ్యాంకులకు అందిస్తామని ఆయన తెలిపారు. నాబార్డ్ సిజిఎం చింతల సుశీల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్డీ కమల్ ప్రసాద్ పట్నాయక్ కూడా ఈ కార్యక్రమంలో సందర్భంగా మాట్లాడారు. ఎస్ఎల్బీసీ తెలంగాణ జనరల్ మేనేజర్, కన్వీనర్ దేబాశిష్ మిత్రా ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

# ఈ పదవి ప్రజలు పెట్టిన భిక్షే

- మోదీ, అమిత్ షా, జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు
- అభివృద్ధికి అధిక నిధులు తెచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా తొలిసారి కరీంనగర్‌లో అడుగుపెట్టిన సంజయ్‌కు అపూర్వ స్వాగతం



**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్):** తనకు కేంద్ర మంత్రి పదవి దక్కడం కరీంనగర్ ప్రజలతోపాటు కార్యకర్తలు పెట్టిన భిక్షేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కార్యకర్తలారా ఆనాడు నాతో కలిసి మీరు కేసీఆర్ పాలనపై పోరాడితే లాఠీదెబ్బలు తిన్నరు. కేసులు ఎదుర్కొ న్నారు. జైళ్లకు వెళ్లారు. రక్తం చిందించారు. ప్రజా సంగ్రామ యాత్రలో నాతో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ కష్టాలను లెక్క చేయకుండా 155 రోజులపాటు 1600 కిలోమీటర్లకుపైగా నడిచారు. పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఈరోజు నాకీ పదవి వచ్చింది. ఈ పదవి మీరు పెట్టిన భిక్షే. ప్రజ లకు, కార్యకర్తలకే ఈ పదవిని అంకితమిస్తున్నా అని పేర్కొ న్నారు. కేంద్ర మంత్రిగా తొలిసారి కరీంనగర్ కు విచ్చేసిన బండి సంజయ్ కు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కరీంనగర్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు వచ్చాను. ఈ సందర్భంగా కరీంనగర్ కు, తెలంగాణ రాష్ట్రానికి సెల్యూట్ చేస్తున్నా. ఈ పదవి వచ్చిందంటే కరీంనగర్ ప్రజలు పెట్టిన భిక్షే. ప్రజలు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించడంవల్లే ఈరోజు మంత్రిగా మీ ముందున్నా. కార్పొరేటర్ నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదిగానంటే... ఇది కేవలం బీజేపీవల్లే సాధ్యమైంది. అమ్మవారి ఆశీస్సులతోనే సాధ్యమైంది. ముఖ్యంగా నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ కార్యకర్తలపై ప్రయోగించిన లాఠీ దెబ్బలకు నాకు గుర్తింపు వచ్చింది. బీఆర్ఎస్ మూర?త్వ పాలనను నిరసించిన కార్యకర్తలను జైలుకు పంపడం ద్వారా నాకు గుర్తింపు వచ్చింది. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ కార్యకర్తలపై రౌడీషీట్లు తెరిచినందున నాకు గుర్తింపు వచ్చింది. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో 155 రోజులు పాదయాత్ర చేసి 1600 కి.మీలు తిరిగితే.. నా అడుగులో అడుగు వేసి కార్యకర్తలు నడిచినందునే ఈ పదవి వచ్చింది. అందుకే ఈ పదవి కార్యకర్తలకే అంకితం. కార్యకర్తలు నా పక్షాన ఉండకుంటే.. లాఠీదెబ్బలు తినకుంటే, జైలుకు వెళ్లకుంటే నాకు ఈ గుర్తింపు వచ్చేది కాదు.. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో అక్రమంగా సంపాదించుకోవడానికో కాదు.నేను సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తను. దేశం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తా. మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకు పనిచేస్తా. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా క్రుషి చేస్తా.ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి, కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తా. రేపు కిషన్ రెడ్డి రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ఆయనతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుండి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళుతున్నా. 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించే ఈ కార్య క్రమానికి తెలంగాణలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సంక్షేమానికి పాటు పడతా
- అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, (నినాదం న్యూస్):** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని ఇచ్చిన 6 గ్యారంటీలను ఆరు నూరైనా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమర్థవంతంగా ప్రజా పాలన నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని ఆయన అన్నారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తమ తీర్పును కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఇచ్చారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనవసరమైన రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని అలాంటి అనవసరమైన మాటలకు స్పందించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ప్రజలు ప్రజా సమస్యలు తీరుస్తారని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అనవసరమైన విషయాలతో రాద్ధాంతం చేస్తున్నాడని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు ఏమి కావాలో ప్రభుత్వం నుండి ఏ రకంగా నిధులు తీసుకురావాలో ఆలోచిస్తూ సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా మంత్రుల సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధి చెందేలా తన ప్రయత్నం ఉంటుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా అనవసరమైన విషయాలపై దృష్టి పెట్టడం తనకు ఇష్టం లేదని ఆయన అన్నారు. నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని ఆయన అన్నారు. త్వరలోనే ప్రణవ్ మార్క్ రాజకీయాన్ని చూపిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్


## స్టోరీ బాగుందని కితాబిచ్చిన విజయ్ సేతుపతి



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సి16'గా ఇది ప్రచారంలో ఉంది. అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించి చాలా రోజులైంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రంపై దర్శకుడు తాజాగా ఓ అప్‌డేట్ ఇచ్చారు. హీరో విజయ్ సేతుపతి నటించిన 'మహారాజ' హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు ఆ చిత్రబృందాన్ని ఇంటర్వ్యూ చేశారు. ఈసందర్భంగా 'ఆర్‌సి16' గురించి విజయ్ మాట్లాడుతూ సిని మా స్టోరీ ఎంతో బాగుందని బుచ్చిబాబును ప్రశంసించారు. 'నాకు ఈ స్టోరీ మొత్తం తెలుసు. విడు దలకు ముందే చెబుతున్నాను ఇది సూపర్ హిట్ అవుతుంది. కథను అద్భుతంగా రాశారు' అని అన్నా రు. అలాగే దీని షూటింగ్ ఆగస్టులో ప్రారంభించనున్నట్లు బుచ్చిబాబు తెలిపారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. షూటింగ్ ప్రారంభించే రోజు దీని గురించి ప్రకటన చేస్తారని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించనున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా.. గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమా సిద్ధం కానున్నట్లు సమాచారం. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. 'గేమ్ ఛేంజర్' పూర్తైన తర్వాత రామ్‌చరణ్ ఈ సినిమాను మొదలుపెట్టనున్నారు.

# కల్కి విడుదలకు ముందే సర్‌ప్రైజ్‌లు

## అలనాటి నటి శోభనలుక్ విడుదల




'కల్కి' విడుదలకు ముందు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని దర్శకుడు నాగ్‌అశ్విన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో ఒక్కో సర్‌ప్రైజ్‌ను రివీల్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. తాజాగా ఇందులో అలనాటి నటి శోభన ఉన్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. ప్రభాస్ హీరోగా నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌లో ఇప్పటికే వివిధ భాషలకు చెందిన పలువురు అగ్ర నటీనటులు భాగమయ్యారు. ఇప్పుడు అలనాటి నటి శోభన కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉన్నారంటూ ఆమె లుక్‌ను విడుదల చేశారు. 'ఆమె పూర్వీకులు కూడా ఆమెలానే వేచి ఉన్నారు' అనే క్యాప్షన్‌ను జోడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'కల్కి'లోని అతిథి పాత్రల గురించి చెప్పాలని నాగ్ అశ్విన్‌ను అడగ్గా 'వేచి ఉండండి' అని ఆయన నవ్వుతూ బదులిచ్చారు. ఇప్పుడు విడుదలకు మరో 8 రోజులే ఉండడంతో ప్రమోషన్‌లో భాగంగా ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకప్పుడు అగ్ర హీరోల సరసన నటించి మెప్పించిన శోభన తెలుగులో చివరిసారి 2006లో వచ్చిన 'గేమ్'లో కనిపించారు. మళ్లీ 18 ఏళ్ల తర్వాత 'కల్కి 2898 ఏడీ' తో టాలీవుడ్‌కు రీ ఎంట్రీ ఇవ్వనుండడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ భైరవగా, అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా నటించారు. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. దిశా పటానీ రోక్సీ పాత్రతో అలరించనున్నారు.

# తంగలాన్ విక్రమ్ లుక్ ఔట్



చియాన్ విక్రమ్ తాజాగా నటిస్తున్న చిత్రం 'తంగలాన్' కోలార్ గోల్డ్ ఫ్యాక్టరీ పని చేసిన తమిళ కూలీల ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిం చారు దర్శకుడు పా.రంజిత్. మాళవిక మోహనన్ , పార్వతీ తిరువోతు హీరోయిన్లు. ప్రతి నాయకుడిగా పశుపతి నటించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని ఈ యేడాది జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు. అయితే, పోస్ట్ ప్రొడక్షన్, గ్రాఫిక్స్ పనులు పూర్తి కాకపోవడంతో చిత్రం విడుదలను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ నుంచి విక్రమ్ కొత్త లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేయగా అది వైరల్‌గా మారింది. లుక్‌లో విక్రమ్‌ని చాలా క్లోజ్‌గా చూపించారు. కళ్లలో కళ్లు పెట్టి తీక్షణంగా చూస్తున్నట్లుగా ఉన్న ఈ పిక్.. విక్రమ్‌లోని విలక్షణతని మరోసారి తెలియజేస్తోంది. స్టూడియో గ్రీన్ పతాకంపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో భారీ బ్జడెట్‌తో ఈ సినిమా నిర్మిస్తున్నారు. కాగా, ఈ మూవీని ఇప్పటికే పలు అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శించగా అనేక అవార్డులు, రివార్డులు వరించడం విశేషం. మూవీ క్రిటిక్స్ నుంచి సైతం ఈ సినిమాకు ప్రశంసలు దక్కుతున్నాయి. ఆగస్టులో విడుదలయ్యే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొ న్నాయి. ఇటీవల ఈ చిత్ర గ్లింప్స్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు పా. రంజిత్ మాట్లాడుతూ.. 'తంగలాన్' సినిమాను చరిత్రలో జరిగిన కొన్ని యదార్థ ఘటనల నేపథ్యంతో తెరకెక్కిస్తున్నాం. ఆ అడ్వెంచర్ స్టోరీని రూపొందించడంలో హీరో విక్రమ్‌తో పాటు మూవీ టీమ్ నాకు ఎంతో సపోర్ట్ చేసింది. హీరో విక్రమ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఆ కష్టం ఏంటో రేపు సినిమా చూసిన అందరికీ తెలుస్తుందని అన్నారు.

# కాశ్మీర్‌లో మిస్టర్ బచ్చన్



దర్శకుడు హరీష్ శంకర్ తన మిత్రుడు రవితేజ కాంబినేషన్ లో 'మిష్టర్ బచ్చన్' సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పుడు చివరి దశకు చేరుకున్నట్టుగా కనపడుతోంది. కేవలం పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి వున్న ఈ సినిమా, ఆ పాటల కోసం సినిమా యూనిట్ కాశ్మీర్ చేరుకున్నారు. అక్కడ అందమైన ప్రదేశాలలో హరీష్ శంకర్ పాటల చిత్రీకరణ చేయనున్నారు. తన సామాజిక మాధ్యమం అయిన 'ఎక్స్'లో హరీష్ శంకర్ ఈ చిత్రంపై కొన్ని పోస్టులు పెట్టారు. అందులో కాశ్మీర్‌లో ఉన్నట్టు చూపించిన కొన్ని ప్రదే శాల బోర్డులను 'ఎక్స్'లో పోస్టు చేస్తూ చాలా ఉత్సాహంగా వున్నట్టుగా చెప్పారు. అలాగే తాను చిత్రీకరణ చెయ్యబోయే పాటలోని కొన్ని చరణాలను కూడా హరీష్ శంకర్ పోస్టు చేశారు. సాహితి గారు రాసిన ఈ పాటని చిత్రీకరణ చెయ్యడానికి ఎంతో ఉత్తేజంగా వుంది అని చెప్పారు హరీష్ శంకర్. ఇంతకు ముందు సాహితి గారు తన సినిమాలకి రాసిన పాటలని కూడా గుర్తు చేశారు. 'గబ్బర్ సింగ్' సినిమాలో రాసిన కెవ్వు కేక.. పాట, అలాగే 'దువ్వాడ జగన్నాథం' సినిమాకి రాసిన అస్మైక యోగ... పాట అప్పట్లో పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. 'మిష్టర్ బచ్చన్' సినిమా నుండి షో రీల్ అని ఒక ప్రచార వీడియోని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఒక్క మాట కూడా వినపడకుండా, కేవలం నేపథ్య సంగీతంతో వుండే ఆ వీడియోకి మంచి ప్రశంశలు వచ్చిన సంగతి తెలిసిందే. పరిశ్రమలో చాలామంది దర్శకులు, మిగతా వాళ్ళు ఆ షో రీల్ గురించి చాలా బాగా మాట్లాడటమే కాకుండా, హరీష్ ని ప్రశంశించారు కూడా. రవితేజ పక్కన భాగ్యశ్రీ బోర్సే అనే అమ్మాయిని తెలుగు తెరకి పరిచయం చేస్తున్నారు హరీష్ శంకర్. అజయ్ దేవగన్ నటించిన 'రైడ్' అనే సినిమాని హరీష్ శంకర్ 'మిస్టర్ బచ్చన్' గా తెరకెక్కి స్తున్నారు. హిందీలో సౌరభ్ శుక్ల చేసిన పాత్రని, తెలుగులో జగపతి బాబు చేస్తున్నారు, ప్రధాన విలన్‌గా నటిస్తున్నారు.




# కల్కి కథ రాయడానికి ఐదేళ్లు పట్టింది

## దర్శకుడు నాగ్ అశ్విన్ వీడియో సందేశం



'భారతీయులకే కాదు... ప్రపంచంలోని అందరికీ సంబంధించిన కథలా 'కల్కి 2898 ఎ.డి' ఉంటుందని దర్శకుడు నాగ్ అశ్విన్ అన్నారు. మన పురాణాలతో ముడిపడిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రా న్ని చూసి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రమే 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రలు పోషించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. ఈ నెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సంద ర్భంగా ఈ కథా నేపథ్యాన్ని ఓ ప్రత్యేకమైన వీడియో ద్వారా పరిచయం చేశారు నాగ్ అశ్విన్. 'చిన్నప్పటి నుంచీ పౌరాణిక చిత్రా లంటే ఎంతో ఇష్టం. 'పాతాళ భైరవి', 'భైరవద్వీపం', 'ఆదిత్య 369'... ఇలా ప్రతి సినిమా విభిన్నమైనదే. హాలీవుడ్ నుంచి వచ్చిన 'స్టార్ వార్స్' చూసినప్పుడు కూడా 'చాలా బాగు న్నాయి కానీ, ఇవి మన కథలు కావా? ఎప్పుడూ పాశ్చాత్య దేశాల నేపథ్యంలోనే జరగాలా?' అనిపించేది. మన పురాణాల్లో చదివిన గొప్ప యుద్ధం అంటే మహాభారతం. పెద్ద సంఖ్యలో గొప్ప పాత్రలు ఉంటాయి. కృష్ణావతారంతో అది ముగుస్తుంది. అక్కడి నుంచి కలియుగంలోకి ప్రవేశించినప్పుడు ఈ కథ ఇంకె లా వెళుతుందనే సృజనాత్మక ఊహతో ఈ కథ రాశా. కృష్ణుడి అవతారం తర్వాత దశావతారం కల్కి. కలియుగంలో ఎలా జరగబోతోంది, ఎలా జరగొచ్చు అనేది ఇందులో చూపించాం. మనం చదివిన పురాణాలన్నింటికీ ఇదొక అంతిమ ఘట్టంలా ఉంటుంది. కలి అనే పాత్ర ప్రతి యుగంలోనూ ఉంటుంది. ఒక యుగంలో రావణుడిలా, మరో యుగంలో దుర్యోధనుడిలా.. ఇలా ఒకొక్క చోట ఒక్కో రూపం తీసుకుంటే, కలియుగానికి వచ్చేసరికి అది చివరి రూపం అనుకుంటే, అతనితో పోరాటం ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ కథ రాస్తూ వచ్చేసరికి ఐదేళ్లు పట్టింది' అంటూ ఆ వీడియోలో చెప్పుకొచ్చారు నాగ్ అశ్విన్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741